
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సురేష్ కమ్యూనికేషన్స్
CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
ఆర్.టి.ఎ సర్వీసెస్
జి.యస్.యం, ఐ.ఎస్సీ
ఎ.ఎస్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
లైఫ్ సర్టిఫికెట్లు
Bank of Baroda BC point


డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 119 | ది. 11-8-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 119 | Date : 11-8-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రిఫార్మ్స్

## కలిదిండిలో మీ భూమి- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పాస్ పుస్తకాల జారీ
- ఈ నెల వరకూ 32.22 లక్షల పుస్తకాలు రైతులకు అప్పగింత
- పట్టాదారు పాస్ పుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం
- పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ
- డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు
- రాష్ట్రంలో ప్రతీ ప్రాజెక్టు తామే కట్టానని కలలు కంటున్నారు





**ఏలూరు/కైకలూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూమి రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రికార్డుల రిఫార్మ్స్ 2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తామని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి- మీ హక్కు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఇ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గా భవానీ అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని సీఎం జారీ చేశారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్టుగా సీఎం రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం ప్రజలు, రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ...” రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ వేగంతో అభివృద్ధి చేస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఇచ్చిన భూమిని 22ఏలో పెడితే దానిని పరిష్కరించి వారికి పట్టాలు ఇచ్చాం. మీ భూమి మీ హక్కు దానిపై ఇతరులు పెత్తనం చేయడానికి వీల్లేదు. పాస్ పుస్తకాలపై గత పాలకులు ఫోటోలు ఎలా వేసుకుంటారు. 2019-24 మధ్య గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా రెవెన్యూ రికార్డులు ధ్వంసం అయ్యాయి. వారికి ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని డిజిటల్ గా 22ఏలో పెట్టేసి వివాదాస్పదం చేశారు. 2024లో అధికారంలోకి రాగానే ఎక్కడికి వెళ్లినా భారీ ఎత్తున భూ ఫిర్యాదులు అందాయి. అప్పుడే వీటన్నిటినీ పరిష్కరించాలని నిశ్చయించుకున్నాం. ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తున్నాం. సమస్యలు పట్టించుకోని వారికి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. గత పాలకులు బటన్ నొక్కటం, పరదాల చాటున రావటం, సభలు పెట్టి చెట్లు నరికేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనే ప్రతీ నెలా సమావేశాల ద్వారా వారిని కలుస్తున్నాం. కరెన్సీకి ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టా దారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. వచ్చే ఏడు నెలల్లో 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల

- 8లో

# భూ సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం!

- కలిదిండి తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- 22-ఏ నుంచి మాజీ సైనికుల భూముల తొలగింపు
- లబ్ధిదారులకు 1-బి ప్రతులు అందజేసిన ముఖ్యమంత్రి
- దశాబ్దాల నాటి సమస్యకు లభించిన పరిష్కారం



**కైకలూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ప్రజల భూ, రెవెన్యూ సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపుతున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో ‘మీ భూమి-మీ హక్కు’ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మొదట స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ 22ఏ బాధితులతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ భూ, రెవెన్యూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**మాజీ సైనికులకు ఊరట..** మాజీ సైనికులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఉద్యోగ విరమణ అనంతరం తమకు ప్రభుత్వం అందించిన భూములు 22-ఏ జాబితాలో చేర్చడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను సావధానంగా విన్న సీఎం చంద్రబాబు.. సంబంధిత భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అదే విధంగా డీ నోటిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేసేలా ఆర్డీఓకు అధికారాలను కల్పించాలని సూచించారు. అలాగే అసైన్డ్ భూములను పట్టా భూములుగా వర్గీకరించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో తమ భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

**2,745 ఎకరాలకు విముక్తి..** లబ్ధిదారులు మాట్లాడుతూ...కొన్నేళ్లుగా తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు గతంలో ఎన్నిసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన ‘మీ భూమి -- మీ హక్కు’ కార్యక్రమం ద్వారా తమ భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భాస్కరరావుపేట, వైవాక, గురవయ్యపాలెం, ఉనికిలి, కలిదిండి గ్రామస్తులతో సీఎం మాట్లాడారు. వారి ఇబ్బందులను ఓపిగ్గా విన్న ముఖ్యమంత్రి.. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఏపీలో ఆమ్రపాలి.. తెలంగాణలో స్మితా సబర్వాల్..

## •పోస్టింగ్ లు లేక డైనమిక్ అధికారుల తిప్పలు..





**అమరావతి/హైదరాబాద్,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** కాటా ఆమ్రపాలి.. స్మితా సబర్వాల్.. మహిళా ఐఏఎస్ అధికారులు. వీరిద్దరిలో దూకుడు ఎక్కువ. డైనమిక్ గా పనిచేసే తీరు ఎక్కువ. పైగా వీరిని సూపర్ స్టార్ ఐఏఎస్ అధికారులు అని పిలిచేవారు. వార్తల్లో కూడా ఎక్కువగా కనిపించేవారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అద్భుతమైన పని తీరుకు ఫలితంగా వీరిద్దరూ మీడియాలో నిత్యం కనిపించేవారు. ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయాలలో పనిచేసే తమ సమర్థతను నిరూపించుకున్నారు. మీడియా వీరిద్దరి గురించి ఎక్కువగా వార్తలు రాస్తూ ఉండేది. సోషల్ మీడియాలో ఈ ఇద్దరు అధికారులు ఎక్కువగా యాక్టివ్ గా ఉండేవారు. విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉన్న ఈ అధికారులకు పోస్టింగ్ ఎందుకు లభించలేదు.. గ్రాఫ్ ఎందుకు తగ్గిపోయింది.. రాజకీయ సమీకరణాలు.. ఇతర అంశాలు వీరికి ఇబ్బందికరంగా మారాయా.. ఆమ్రపాలి తనకు పోస్టింగ్ కేటాయించే విషయంలో న్యాయపోరాటం చేసింది. అందులో గెలిచింది. ఈమెకు డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ కేటాయింపులలో ఏపీ క్యాడర్ లభించింది. ఈమెకు మొదటి నుంచి కూడా తెలంగాణ రాష్ట్రంలో పనిచేయాలనేది బలమైన ఆకాంక్ష. అనేక రకాలుగా పోరాటాలు చేసినప్పటికీ ఈమె ఏపీ క్యాడర్లో పనిచేయాల్సి వచ్చింది. సరైన ప్రాధాన్యం లభించకపోవడంతో వరుసగా సెలవులు తీసుకున్నారు. ఆ తర్వాత ఎటువంటి బాధ్యతలు లేని నార్మల్ ట్రాన్స్ఫర్ ను ఎదుర్కొన్నారు.వీరికి సమర్థత ఉంది. కాకపోతే సమీకరణాలవల్ల పోస్టింగ్ కు దూరంగా ఉండాల్సి వస్తోంది. గతంలోని వరంగల్ కలెక్టర్ గా.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పని చేశారు. ఆ అనుభవాన్ని కూడా ప్రభుత్వం వినియోగించుకోలేదు.

**స్మితా సబర్వాల్..** వీరు క్రేజీ అధికారిగా పేరు తెచ్చుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువకాలం తెలంగాణ రాష్ట్రంలో పనిచేశారు. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక అధికారిగా వ్యవహరించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులలో ముఖ్యపాత్ర పోషించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈమెకు విపరీతమైన ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. ఒక దశలో ఈమె నెక్స్ట్ టు సీఎం అన్నట్టుగా వ్యవహరించారు. ప్రభుత్వం మారిన తర్వాత స్మితకు ప్రాధాన్యం తగ్గిపోయింది. పైగా అస్మిత సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పరోక్ష విధానంలో విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈమె వ్యవహార శైలిపై కూడా ప్రభుత్వ పెద్దలకు ఆగ్రహం ఉండడంతో ప్రాధాన్యం లేని విభాగాలు కేటాయించారు.

# మావోయిస్టు కంచుకోట కర్రిగుట్టలో డీజీపీ పర్యటన

- మావోయిస్టు స్థావరం నుంచి పర్యాటక కేంద్రంగా కర్రిగుట్ట
- 50 ఏళ్ల తర్వాత శాంతి.. అభివృద్ధికి శ్రీకారం
- రహదారి పనులను పరిశీలించిన డీజీపీ సి.పి.ఆనంద్
- మావోయిస్టుల లొంగుబాటుకు పునరావాస చర్యలు
- సీఆర్పీఎఫ్ సేవలను అభినందించిన సీవీ ఆనంద్





**ములుగు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఒకప్పుడు మావోయిస్టుల కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న తెలంగాణ--ఛత్తీస్‌గఢ్--ఒడిశా సరిహద్దులోని కర్రిగుట్టలో ఇప్పుడు శాంతి నెలకొనడంతో అభివృద్ధి, పర్యాటక మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.దసోమవారం కర్రిగుట్టను సందర్శించిన డీజీపీ సీవీ ఆనంద్.. మారుమూల అటవీ ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, శాంతికి ప్రతీకగా తెల్ల పావురాలను ఎగురవేశారు. పోలీస్, సీఆర్పీఎఫ్, అటవీ, రెవెన్యూ, పర్యాటక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ.. తెలంగాణ పోలీస్, గ్రేహౌండ్స్, స్పెషల్ పోలీస్ బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు, ఛత్తీస్‌గఢ్ పోలీసుల సమన్వయంతో చేపట్టిన ఆపరేషన్ల వల్ల ఈ ప్రాంతంలో మావోయిస్టుల కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. ఆపరేషన్ కగార్ సమయంలో దాదాపు 700 మంది మావోయిస్టులు లొంగిపోయారని, పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా.. మరికొందరు జనజీవన స్రవంతిలోకి తిరిగి వచ్చారని చెప్పారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొద్దిమంది కేంద్ర కమిటీ స్థాయి నేతలు మాత్రమే క్రియాశీలకంగా ఉన్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని డీజీపీ వివరించారు. ఆర్థిక సహాయం, భూమి కేటాయింపు, జీవనోపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారు సమాజంలో తిరిగి స్థిరపడేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

**పర్యాటక కేంద్రంగా కర్రిగుట్ట..** కర్రిగుట్టకు అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్నాయని సీవీ ఆనంద్ తెలిపారు. పర్యావరణ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. పామూరు నుంచి చలమాదవ వరకు తారు రోడ్డు పనులు పూర్తయ్యాయని, త్వరలో బీటీ రోడ్డు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారి కనెక్టివిటీ మెరుగుపరచడంతో పాటు విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్, ఇతర మౌలిక వసతులను కల్పించి పర్యాటక అభివృద్ధికి అనుకూల వాతావరణం సృష్టించనున్నట్లు చెప్పారు. పామూరు క్యాంపు సమీపంలో నివసిస్తున్న గుత్తి కోయ కుటుంబాలకు డీజీపీ నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, ప్రభుత్వం నుంచి నిరంతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**సీఆర్పీఎఫ్ సేవలకు ప్రశంసలు..** మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో దశాబ్దాలుగా రాష్ట్ర పోలీసులతో కలిసి పనిచేస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బంది సేవలను డీజీపీ సీవీ ఆనంద్ ప్రత్యేకంగా ప్రశంసించారు. కఠినమైన అటవీ ప్రాంతాల్లో 196వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ సిబ్బంది నెలల తరబడి కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహిస్తున్నారని, వారి అంకితభావం, వృత్తి నైపుణ్యం ఈ ప్రాంతంలో శాంతి పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.

### దేవదాయ ధర్మదాయ శాఖ
### శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ
### షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-8-2026 గురువారం ఉదయం 10:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం (అడుగులలో) | షాపుకు ధరావత్తు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1) | 7/125 | 6 x 8 | 10,000/- | ది. 1-9-2026 నుండి ది. 31-8-2029 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మత పరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6 హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.
9. శ్రీ స్వామివారి దేవాలయ అభివృద్ధి పనులు చేయు సందర్భములో షాపును తొలగించవలసినచో అంగీకరించవలెనే తప్ప తగాయిదా పడరాదు.

ఇట్లు
సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

గుడివాడ
ది. 1-8-2026

### పబ్లిక్ నోటీసు

నా క్లయింటు విజయవాడ కాపురస్థులు శ్రీపతి సుభాష్ చంద్రబోస్ గారి కుమారుడు సురేష్ గారి సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా... నాక్లయింటు యీదిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కర్ణాటక రాష్ట్రం Davangere జిల్లా, 2వ స్టేజ్, డోర్ నెం. 515/8, విద్యానగర (P.O) కాపురస్థులు నర్రా ఆంజనేయ చౌదరి గారి కుమారుడు నర్రా కృష్ణారావు గారి వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై ఒప్పందం కుదుర్చు కొని యున్నారు. సదరు ఆస్తి నర్రా కృష్ణారావు గారు మరియు వీరి అన్నదమ్ములు కలిసి రిజిస్టర్డు దస్తావేజు నెం. 1731/1971రు ద్వారా 1971సం.లో పార్టీషన్ చేసుకొని యున్నారు. దర్మిలా వీరి తండ్రి గారైన ఆంజనేయచౌదరి గారు తనకు గల మరికొంత ఆస్తిని రిజిస్టర్డు వీలునామా నెం. 4/2017రు ద్వారా 2017సం.లో తన కుమారులైన నర్రా కృష్ణారావు వగైరాలకు సంక్రమింపజేసిన తదుపరి సదరు కృష్ణారావు గారి అన్నదమ్ములు అందరూ కలిసి కృష్ణారావు గార్కి పవర్ ఆఫ్ ఆటార్నీ ఇచ్చియున్నారు. కావున అట్టి ఆస్థిపై ఎవరికైనా వారసత్వపు హక్కులు గానీ , ఇతరత్రా ఏవిధమైన లావాదేవీలు గానీ, క్లయిములు గానీ వున్న యెడల 7 రోజుల లోపు వ్రాత పూర్వకముగా తెలుపగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు పరిగణలోకి తీసుకొనబడవు.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా,పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పామర్రు మండలం, జమీగొల్వేపల్లి గ్రామ ఏరియా R.S. No. 43-2నందు గల య.1.44 సెంట్లు మాగాణి భూమికి గల హద్దులు : **తూర్పు** : రోడ్డు, **పడమర** : త్రిపురనేని రామచంద్రరావు, **దక్షిణం** : త్రిపురనేని రామచంద్రరావు, **ఉత్తరం** : కాట్రగడ్డ నాగేశ్వరరావు.

శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం, న్యాయవాది
సెల్ : 9505027579. మచిలీపట్నం, ది.10.08.2026

## బోండా ఉమా తర్వాత మంత్రి సుభాష్
# చంద్రబాబు ఆదేశాలను పట్టించుకోని టీడీపీ నేతలు...?




**విజయవాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** టీడీపీ అధినేత చంద్రబాబు చెబుతున్న మాటలను ఆ పార్టీ నాయకులు లైట్ తీసుకుంటున్నారా? వైసీపీ నాయకులతోను, ఆ పార్టీ మాజీ మంత్రులతోనూ వేదికలు పంచుకోవద్దని ఇచ్చిన ఆదేశాలను పెడచెవిన పెడుతున్నారా. ? అంటే.. ఔనన సమాధానమే వినిపిస్తోంది. ఇటీవల విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు.. వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి వేదికను పంచుకున్నారు. చెట్టాపట్టాలేసుకుని పక్కపక్కనే కూర్చుని కబుర్లు చెప్పారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపింది. దీనిపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన నుంచి వివరణ తీసుకున్నారు. దీనికి సంబంధించి నాలుగు రోజుల పాటు రాజకీయాలు వేడివేడిగా సాగాయి. “గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దు. అది ఎవరైనా సరే.. ఉపేక్షించేది లేదు.” అని ఆ సమయంలో చంద్రబాబు గట్టిగానే చెప్పారు. పార్టీ నాయకులకు మౌఖిక ఆదేశాలు కూడా ఇచ్చారు. బోండా ఉమా నుంచి వివరణ తీసుకోవడమే కాదు.. నేరుగా ఆయనను హెచ్చరించారు కూడా. అయితే.. ఈ పరిణామం చూసిన తర్వాత కూడా.. నాయకుల్లో మార్పు రాకపోవడం గమనార్హం.

**తాజాగా కార్మిక శాఖ మంత్రి సుభాష్..** నేరుగా వైసీపీ నాయకులతో వేదికను పంచుకున్నారు. వైసీపీ స్థానిక నాయకులతో కలిసి పక్కపక్కనే కూర్చున్నారు. కబుర్లు చెప్పారు. వారితో సరదాగా నవ్వుకుంటూ.. వ్యవహరించారు. ఈ వ్యవహారం ఇప్పుడు టీడీపీలో తీవ్రస్థాయి చర్చకు దారి తీసింది. “క్షేత్రస్థాయిలో మంత్రులే ఇలా వ్యవహరిస్తే ఎలా అంటూ.. చంద్రబాబు మరోసారి మంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారని తెలిసింది. వారి నుంచి తక్షణమే వివరణ కోరండి” అని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును ఆదేశించారు.

# కే. శే. మండలి కృష్ణా రావు చిరస్మరణీయుడు

## –పురస్కార గ్రహీత నిమ్మరాజు



**విజయవాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** రాజకీయ చరిత్ర లో ముందెన్నడూ లేని రీతిలో నభూతో నభవిష్యత్ అన్న చందంగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో ఏడాది పాటు ఎంతో ఘనంగా శత జయంతోత్సవాలు జరిపించుకున్న కీ శే మండలి వెంకట కృష్ణా రావు చిరస్మరణీయుడంటూ సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు ప్రస్తుతించారు. దివిసీమ గాంధీ గా ఉన్నతికెక్కిన కృష్ణారావు పేరిట తాను పాత్రికేయ పురస్కారాన్ని అందుకోవటం తన 45 ఏళ్ల జర్నలిజం చరిత్రలో ఎన్నటికీ మరువలేనిదన్నారు. 1980 నుంచి కూడా మండలి కుటుంబం తో తనకు సాన్నిహిత్యం ఉందన్నారు. భావితరాలకు ఆదర్శ ప్రాయుడైన మండలి కృష్ణారావు జీవిత చరిత్రను ప్రపంచవ్యాప్తంగా తెలుగు పాఠ్యాంశాలలో చేర్చేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు తెలుగు రచయితల సంఘం, ఇతర తెలుగు సంఘాలు కృషి చేయవలసిందిగా నిమ్మరాజు విజ్ఞప్తి చేశారు. తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృతి కళాశాల లో ఐదేళ్ళపాటు భాషా ప్రవీణ కోర్సు పూర్తి చేసి ఆపై జర్నలిస్టుగా కొనసాగుతూనే నాలుగేళ్లపాటు జిల్లా పరిషత్.....ఇతర విద్యా సంస్థల్లో తెలుగు పండితునిగా పని చేయటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా నిమ్మరాజు తెలిపారు.

# 1979- 80 పూర్వ విద్యార్థుల అపురూప ఆత్మీయ సమ్మేళనం



**విస్సన్నపేట,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 1979– 1980 శ్రీ కావలి శంకర రావు పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపురూప ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేశ్వరరావు డిఎస్పి, ఎం యాకోబు ఆర్ అండ్ బి ఎస్ ఇ, పెండెం వెంకట రామకృష్ణ హై స్కూల్ టీచర్, ఏ బక్కయ్య హై స్కూల్ హెచ్ఎం, ఎం నాగభూషణం కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వహించి ప్రస్తుత సంవత్సరంలో రిటైర్డ్ కావడంతో కావడంతో వారిని ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు కర్నాటి చక్రవర్తి వీర కోటి,రంగా శోభన బాబు, పల్లెపాశీ లక్ష్మయ్య, రామినేని సత్యనారాయణ, గాంధీ, సురేష్, ఏ లాలయ్య, కె.వి నాగేశ్వరరావు,ఎయిర్ ఫోర్స్ సీనియర్ ఉద్యోగి పాండురంగారావు పాల్గొన్నారు.

# కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొలికపూడి జన్మదిన వేడుకలు





**విస్సన్నపేట,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాంజనేయ స్వామి వారి ఆలయంలో తిరువూరు శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు జన్మదిన వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి పార్టీల సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వేదమంత్రాలతో పసుపు కుంకుమ గంధం తదితర పూజా ద్రవ్యాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలతో స్వామివారికి ఘనంగా పూజలు జరిపారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ లో భారీ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఎమ్మెల్యే జన్మదిన సంబరాలు చేశారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు.

# పింఛన్ మార్గదర్శకాలు



**విస్సన్నపేట,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఏపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ వరాల లో భాగంగా అతి త్వరలో పించన్లు ఇచ్చే అవకాశం ఉన్నందున మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ తెలుసుకో వలసిన అవసరం ఎంతైనా ఉన్నది. దరఖాస్తుదారుని ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ లింక్ అయి ఉండాలి. ప్రభుత్వం ప్రకటించిన వయోపరిమితి పట్ల అవగాహన వీటితోపాటు కుల ధ్రువీకరణ పత్రశీ కూడా కావలసి ఉంటుందని విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది. వికలాంగ,వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, చేనేత, గీత,డప్పు కళాకారులు, హెచ్ఐవి బాధితులు, తల సేమియా వ్యాధిగ్రస్తులు,పక్షవాత పీడితులు సంబంధిత పత్రాలను అందుబాటులో ఉంచుకుంటే ప్రభుత్వ ప్రకటన వెలువడిన అనంతరం దరఖాస్తు చేసుకునేందుకు సర్వం సిద్ధంగా ఉంటుందని సర్వత్రా వినిపిస్తుంది.

# ఎముకల,కీళ్ల పటిష్టతకు అందరూ వ్యక్తిగతంగా దృష్టి పెట్టాలి..

**● ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు పోషకాలు ఉన్న ఆహారం రోజు తీసుకోవాలి. ● లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి**






**కాకినాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఎముకలు,కీళ్లను ఆరోగ్యవంతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాలని, రోజు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా సాధ్యమౌతుందని లీ ఫౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. కాకినాడలో లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఎముకలు, కీళ్ల ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు వేశారు. లీ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ కాకినాడ మరియు జెసిఐ కాకినాడ పోర్ట్ సంయుక్త ఆధ్వర్యంలో, కాకినాడ శ్రీనగర్‌లోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ హాల్‌లో ఉచిత ఎముకలు మరియు కీళ్ల ఆరోగ్య నిర్ధారణ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో మొత్తం 150 మందికి వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.

**అందించిన వైద్య సేవలు & పరీక్షలు :** ఈ శిబిరంలో పాల్గొన్న లబ్ధిదారులకు ఎముకల ఖనిజ సాంద్రత , శరీర ఆకృతి విశ్లేషణ , శరీర కొలతలు , నడుము మరియు నిరుల నిష్పత్తి , చేతి పట్టు సామర్థ్యం హిమోగ్లోబిన్ (హెచ్.బి), రక్తంలో చక్కర పరిమాణం , రక్తపోటు మరియు శరీర ఉష్ణోగ్రత వంటి సమగ్ర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం అనుభవజ్ఞులైన వైద్యులు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, వారి ఆరోగ్య మెరుగుదలకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. అలాగే బాధితులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లీ పౌండేషన్ ట్రస్టీ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ మనిషి శరీరంలో అతి ముఖ్యమైన భాగాలుగా ఎముకలు,కీళ్లు చెప్పవచ్చాని వాటిని నిత్యం అరోగ్యకరం ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు.అంతే కాకుండా మనం పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లీ హెల్త్ మేనేజర్ సురేష్, క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి మరియు సరోజిని, వైద్యులు డాక్టర్ రావు బాబు, న్యూట్రిషనిస్టులు మాధురి, క్రాంతి, జి.ఎన్.ఎమ్ భాగ్యలత, యోగా మాస్టర్ అఖిల్ సూర్యతేజ మరియు లీ టీమ్ సభ్యులు ,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి కృష్ణమూర్తి, కార్యదర్శి వి. నూక రాజు, కోశాధికారి పి. రాజు, జెసిఐ అధ్యక్షుడు పి. అనిరుద్, కోశాధికారి వీరేష్, ప్రాజెక్ట్ చైర్మన్ లయన్ జివిఎల్ జగన్నాధ రావు, కో–ప్రాజెక్ట్ చైర్మన్ కొమ్మిశెట్టి కుమార్, రీజియన్ చైర్మన్ డి. రామసుబ్రమణ్యం, కార్యదర్శి ఎంవిఆర్ మోహన్ కుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.వి. సత్యనారాయణ, సెక్రటరీ కే. సురేశ్, కోశాధికారి ఎం. హనుమంతరావు మరియు ఇతర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ర్యాలీకి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



**తిరువూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానా లను నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరువూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టారు. మధిర రోడ్డు నుంచి ప్రారంభమైన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైసీపీ జెండాలు చేతబూని ప్రభుత్వా నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని అన్నారు.విద్యార్థులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే వైసీపీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్వామిదాస్ హెచ్చరించారు.ప్రజల పక్షాన వైసీపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం మెడలు వంచి ప్రజలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.ర్యాలీలో వైసీపీ నాయకులు, మండల, పట్టణ స్థాయి నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● పెనుగంచిప్రోలు మండలంలో అంతర్రాష్ట్ర దొంగల సంచారం ● ఎస్సై అర్జున్ కీలక హెచ్చరిక**



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అర్జున్ ముఖ్య సూచనలు చేశారు. మండల పరిధిలో అంతర్రాష్ట్ర దొంగలు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఇళ్లకు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను వెంటనే పరిశీలించుకోవాలని, అవి సక్రమంగా పనిచేస్తున్నాయా..? రాత్రి సమయంలో స్పష్టంగా రికార్డింగ్ అవుతోందా.? అనే విషయాలను చెక్ చేసుకోవాలని ఎస్సై అర్జున్ తెలిపారు.ముఖ్యంగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనాలకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గ్రామాల్లో కనిపిస్తే వారి కదలికలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలి ఇళ్లకు తాళాలు వేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ముందుగా పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్‌కు సమాచారం.అందించాలని ఎస్సై అర్జున్ సూచించారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో పోలీసుల నిఘాను మరింత పెంచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఎస్సై అర్జున్ తెలిపారు. పోలీసుల సూచనలు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయో పరిశీలించుకోవాలి. రాత్రివేళల్లో అపరిచితుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి.అనుమానాస్పద వాహనాలు/వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.దూర ప్రాంతాలకు వెళ్లేవారు పోలీస్ స్టేషన్‌కు ముందుగా సమాచారం ఇవ్వాలి. ఇంటి తలుపులు, గేట్లు, తాళాలు సక్రమంగా ఉన్నాయో చూసుకోవాలనీ ఎస్ ఐ అర్జున్ తెలిపారు..

# కాకినాడలో ఇక ఫ్లెక్సీ కనిపిస్తే చర్యలు !

**● అనధికార కట్టడాలు, డిజిటల్ డోర్ నంబర్లపై కమిషనర్ సత్యనారాయణ సమీక్ష**



**కాకినాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** నగర సుందరీకరణకు విఘాతం కలిగించే అనధికారిక ఫ్లెక్సీలు, పోస్టర్లు ఇకపై ఎక్కడా కనిపించకూడదని, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికారులు, మంత్రులు నగరానికి రానున్న నేపథ్యంలో కాకినాడను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలోని అనధికారిక ఫ్లెక్సీలు, పోస్టర్ల తొలగింపు, అనధికార కట్టడాలు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, ఆక్రమణలు, డిజిటల్ డోర్ నంబర్ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యటిస్తూ ఫ్లెక్సీలు, అనధికార నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలకు డిజిటల్ డోర్ నంబర్లు కేటాయించకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో టీపీఎస్‌లు రామ్మోహన్, బాలసుబ్రహ్మణ్యం, సచివాలయ టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ జట్టుకు ఎంపికైన ఎస్ ఎస్ కె స్కూల్ విద్యార్థులు

**● అండర్--17 విభాగంలో ప్రతిభ కనబర్చిన ఎం.తుషిత, బి.అనిల్**






**మైలవరం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** బాపట్లలోని కె.వి.ఆర్.అండ్.ఎం.కె. ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 8,9 తారీఖులలో జరిగిన 12వ అండర్ 17, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవల్ బాలబాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలలో బాలికల విభాగంలో ఎన్.టి.ఆర్ జిల్లా తరుపున మైలవరం పట్టణంలోని ఎస్ ఎస్ కె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జట్టు అత్యంత ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు.ఈ జట్టు విజయంలో కెప్టెన్ గా కీలక పాత్ర పోషించిన ఎస్.ఎస్.కె. విద్యార్థిని యమ్.తుషిత ను సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేయడం జరిగింది.అలాగే అండర్ 17 బాలుర విభాగంలో కృష్ణాజిల్లా తరుపున ఎస్ ఎస్ కె హైస్కూల్ తరుపున విద్యార్థులు ఆరుగురు పాల్గొని అత్యంత ప్రతిభకనపరిచి కృష్ణా జిల్లా జట్టును రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారని, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన ఎస్ ఎస్ కె విద్యార్థి లెగ్ స్పిన్నర్ బి. అనీల్ కుమార్ ను సెలక్టర్లు జాతీయ జట్టుకు ఎంపిక చేసినట్లు ఎ.పి.టెన్నిస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి ఆర్.డి.ప్రసాద్ తెలియజేశారు. ఈ నెల 7వ తేదీన అమరావతి ఛాంపియన్ షిప్ సందర్భంగా నందిగామలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో మైలవరం నియోజకవర్గం తరుపున పోటీలలో పాల్గొని అండర్ 17 బాలికల ఖో ఖో లో ఎస్ ఎస్ కె విద్యార్థులు ఎ.తేజస్విని(10 వ తరగతి) బి.ప్రవస్థ (9 వతరగతి) అండర్ 17 విభాగం బాలుర ఖో ఖో లో పి.హేమంత్ కుమార్ (10 వ తరగతి) అండర్–23 బాలికల కబడ్డీలో ఎ.నాగసాయి నిత్య (10 వ తరగతి) లు ఎన్.టి.ఆర్ జిల్లా జట్టు కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థుల కు ఎస్ ఎస్ కె హైస్కూల్ మేనేజ్ మెంట్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర భాజపా అధ్యక్షుడు జన్మదినం సందర్భంగా అన్నదానం



**కాకినాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా కాకినాడ జిల్లా భాజపా ఉపాధ్యక్షులు మరియు కాకినాడ రూరల్ ఇంచార్జి గిసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మా రాష్ట్ర అధ్యక్షులు మరిన్ని పుట్టినరోజులు చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు అలాగే రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని మరింత బలోపేతం చేసే విధంగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్తో కలిసి మరింత కృషి చేస్తానని శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు భాజపా నాయకులు పైడా భవానిప్రసాద్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, శ్రీదేవి,దాట్ల వర్మ, కుండల సాయి, తుమ్మలపల్లి నారాయణ,చోడిశెట్టి రమేష్,తుమ్మలపల్లి నాని పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పోస్టల్ విశ్రాంత ఉద్యోగుల నిరసన



**కాకినాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఏఐపిఆర్ఎ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి దేబినాథ్ పిలుపు ననుసరించి సోమవారం కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద విశ్రాంత ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.కోర్టు తీర్పును అమలు చేసి సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. పెన్షన్ వర్క్ ప్రధాన తపాలా కార్యాలయం నుండి వేరొక చోటికి బదిలీ చేయరాదన్నారు. అపెక్స్ కోర్టు తీర్పు అమలు చేసి పదోన్నతులు ఇవ్వాలన్నారు. పోస్టల్ అకౌంట్స్ కార్యాలయంలో పనిచేసిన వారికి పే స్కేల్ అమలు చేయాలని,జూన్ డిసెంబర్ నోషనల్ ఇంక్రిమెంట్ చనిపోయిన పెన్సనర్స్ వారసులకు వర్తింపచేయాలన్నారు. ఫ్యామిలీ పెన్సనర్స్ కేసులు సత్వరం పరిష్కారం చేయాలని కోరారు.అనంతరం ఇంచార్జి పోస్టల్ సూపరింటెండెంట్ రామకృష్ణకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పెన్షనర్స్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ డి.మాణిక్యాలరావు కార్యదర్శి తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు. సెంట్రల్ గవర్నమెంట్ పెన్షనర్స్ సంఘం జనరల్ కార్యదర్శి ఎస్ వి యస్ ఎన్. సాయిరాం, ఎన్ .త్రినాధరావు,నరసింహారావు, మున్నేశ్వరరావు జిఎస్. సర్వేశ్వేశ్వరరావు, పివిఎన్. రామారావు, అర్విఎవిఎస్ఎన్ మూర్తి, వై.కామేశ్వరరావు, రామ మోహనరావు,టి. పద్మనాభం,సిహెచ్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సక్కుభాయ్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే





**గన్నవరం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం, పెద్ద ఆవుటపల్లి గ్రామానికి చెందిన గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు మరీదు శ్రీధర్ మాతృమూర్తి సక్కుభాయ్ గత రాత్రి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వారి నివాసానికి చేరుకుని దివంగత సక్కుభాయ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు దివంగత సక్కుభాయ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు.

# సోమన్న "బంగారు మొలతాడు" నూట నాలుగవ (104)పుస్తకావిష్కరణ



**కర్నూలు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న నూట నాలుగవ (104 )పుస్తకం "బంగారు మొలతాడు" పుస్తకావిష్కరణ వేమన విజ్ఞాన కేంద్రం, తిరుపతిలో ఘనంగా జరిగింది. వేమన విజ్ఞాన కేంద్రం మరియు అరసం తిరుపతి శాఖ ఆధ్వర్యంలో విశ్రాంత ఆచార్య డా. నాగపట్ల భక్త వత్సలరెడ్డి,సభాధ్యక్షులు మల్లారపు నాగార్జున, ఆత్మీయ అతిథులు డా. మన్నవ గంగాధర ప్రసాద్, చిల్లకూరు ఆదినారాయణ రెడ్డి,నడ్డి నారాయణ మరియు పుస్తక సమీక్షకులు డా. నెమిలేటి కిట్టన్న గారల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరంఈ పుస్తకాన్ని కిట్టన్న నెమిలేటి గారికి అంకితం చేశారు. పిదప బాలసాహిత్యంలో కవి సోమన్న విశేష కృషికి గాను తగురీతిగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో యువశ్రీ మురళి,గోవిందయ్య, పేరూరు బాలసుబ్రమణ్యం, కాపిరెడ్డి కృష్ణా రెడ్డి, కవి సురేంద్ర రొద్ద పాల్గొన్నారు. శతాధిక గ్రంథకర్త, కృతికర్త గద్వాల సోమన్నను తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరూ అభినందించారు.

# హనుమాన్ నగర్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బోనాల పండుగ**







**కూకట్ పల్లి,ఆగస్ట్ 10 (వార్తాప్రభ)** :బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు విచ్చేసి నల్ల పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారబోయిన రవికుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,రోజా దేవి రంగారావు,గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు,నాయినేని చంద్రకాంత్ రావు,జగద్గిరిగుట్ట సీఐ సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతికా అని యువత మన సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,మాజీ అధ్యక్షులు విఠల్,బాలు యాదవ్,ఏక్నాథ్,శివకుమార్, టైల్స్ శ్రీనివాస్,పరమేష్ గౌడ్,ఎర్రన్న, వెంకటయ్య,వెంకటేష్,శంకర్ సింగ్,కాసిం,వీరేష్, సోపన్ రావు, బస్సు రాము,జి.రాములు,రాంరెడ్డి, మల్లికార్జున్ ,సతీష్,శ్రీకాంత్ యాదవ్,లోహిత్,కామయ్య, పాల్గొనరావు, కాలనీవాసులు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సనత్ నగర్ లో అమ్మవారికి బోనాల సమర్పణ



**సనత్ నగర్, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా హైదరాబాదులో సనత్ నగర్ లో భారీ ఎత్తున ప్రజలందరూ అమ్మవారికి గ్రామ దేవతకి బోనం సమర్పించారు. అందులో భాగంగా మాజీ ధర్మకర్త ఆంజనేయులు, యాదవ కుటుంబ సభ్యులు కూడా గ్రామ దేవత అయినటువంటి పోచమ్మ తల్లికి బోనం సమర్పించి సకల ప్రజలు అందరూ సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యతో ఉండాలని మరియు వర్షాలు సకాలంలో పడాలని కోరుకున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సోదరీమణులు అందరూ పాల్గొని అమ్మవారికి సమర్పించడం జరిగింది.

# చేర్యాల్ మాజీ ఎమ్మెల్యే గొర్ల సిద్దయ్య మృతి

**హైదరాబాద్,ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేర్యాల మాజీ ఎమ్మెల్యే గోర్ల సిద్దయ్య (95) వయో. వృద్ధాప్య అనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో కన్నుమూశారు.సిద్దయ్య ధూల్మిట్ట మండలం, బైరన్‌పల్లిలో పుట్టి పెరిగారు. తెలంగాణ సాయుధ తిరుగుబాటు సమయంలో రజాకార్లను ఎదుర్కొన్నందుకు ఈ గ్రామం ప్రసిద్ధి చెందింది, ఆ తిరుగుబాటులో దాదాపు 100 మంది గ్రామస్థులు మరణించారు.1978లో సిద్దయ్య ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ (ఐ) టికెట్‌పై పోటీ చేసి, నిమ్మ రాజిరెడ్డిని 7,056 ఓట్ల తేడాతో ఓడించారు. సిద్దయ్యకు 18,547 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి రాజిరెడ్డికి 11,491 ఓట్లు వచ్చాయి.1983 అసెంబ్లీ ఎన్నికలలో, సిద్దయ్య రాజి రెడ్డి చేతిలో 7,819 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సిద్దయ్య భార్య శాంతమ్మ మూడేళ్ల క్రితం మరణించారు. అప్పటి నుండి, ఆయన హైదరాబాద్‌లో



న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న తన కుమారుడు భాస్కర్‌తో కలిసి ఉంటున్నారు. 1948 ఆగస్టు 27న నిజాం యొక్క ప్రైవేట్ సైన్యమైన రజాకార్లు గ్రామంపై దాడి చేసినప్పుడు సిద్దయ్య వయస్సు 17 సంవత్సరాలు. మాజీ ఎమ్మెల్యే సిద్దయ్య అంత్యక్రియలు హైదరాబాద్‌లో జరగనున్నాయి. 2009లో చెరియల్ నియోజకవర్గాన్ని రద్దు చేసి, పొరుగున ఉన్న జనగామ నియోజకవర్గంలో విలీనం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు సిద్దయ్యకు నివాళులర్పించారు. పోరాటయోధుడు, మాజీ ఎమ్మెల్యే సిద్దయ్య మృతి పట్ల అఖిల భారత యాదవ మహాసభ జాతీయ సంరక్షకులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎం రాజేందర్ యాదవ్, ఎం బలమల్లేష్ యాదవ్, డి వెంకట్ నర్సయ్యా యాదవ్,ప్రధాన కార్యదర్శులు వి మల్లేష్ యాదవ్, పోచబోయిన శ్రీహరి యాదవ్, బైకాన్ శ్రీనివాస్ యాదవ్, ఎడ్ల హరిబాబు యాదవ్, కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్, జనగాం జిల్లా అధ్యక్షులు బానుక సిద్ధిరాజ్ యాదవ్, జనగాం జిల్లా యువజన అధ్యక్షులు రజాక్ యాదవ్ తదితరులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

# దశలవారీగా కాలనీల అభివృద్ధి!!

● సమస్యలకు శాశ్వత పరిష్కారం ● రూ.8 లక్షలతో రోడ్డు నిర్మాణం ● కాలనీల రూపురేఖలు మారుస్తాం ● మేయర్ మహంకాళి స్వామి

**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 10 (వార్తాప్రభ)**:రామగుండం నగరపాలక సంస్థ 35వ డివిజన్ పరిధిలో సప్తగిరి కాలనీ, రాజ్యలక్ష్మీ కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేస్తూ మౌలిక వసతుల సమస్యలకు పరిష్కారం చూపుతున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం రాజ్యలక్ష్మీ కాలనీలో రూ.7 కోట్ల స్పెషల్ ఫండ్ ప్యాకేజీలో భాగంగా రూ.8 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ తో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీల్లో వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాజ్యలక్ష్మీ, సప్తగిరి కాలనీలను వరద ముంపు నుంచి కాపాడేందుకు వరద నీటి కాలువ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. గతంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం డ్రైనేజీ నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ఎమ్మెల్యే సూచనల మేరకు రాజ్యలక్ష్మీ కాలనీలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇటీవల డివిజన్‌లో నిర్వహించిన వార్డు సందర్శనలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించామని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన



రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత కాలనీల్లో రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు పారిశుధ్య సమస్యలు కూడా తగ్గుతాయని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. మిగిలిన సమస్యలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# రైతాంగ వ్యతిరేక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి.

**- ఏం.సి.పి.ఐ.(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్. చంద్రశేఖర్ డిమాండ్**

**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (వార్తాప్రభ)**:అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న రైతాంగ వ్యతిరేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎంసీపీఐ(యు) పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎన్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.ఎస్‌కేఎం పిలుపులో భాగంగా మియాపూర్ క్రాస్‌రోడ్ నుంచి ఆల్విన్ చౌరస్తా వరకు సోమవారం నిర్వహించిన ఎంసీపీఐ(యు) ప్రజా సంఘాల జైల్‌భరో ర్యాలీలో ఆయన మాట్లాడారు.1991లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలతో ప్రభుత్వ రంగం,ప్రజా అవసరాలు ప్రైవేటుపరమయ్యాయని విమర్శించారు.ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగిస్తూ అదానీ,అంబానీలకు ప్రయోజనం చేకూరుస్తోందని ఆరోపించారు.కార్మిక వ్యతిరేక చట్టాలతో పాటు అమెరికాతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాలు రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు.అమెరికా ఎగుమతులపై భారత్ 18 నుంచి 50 శాతం వరకు సుంకాలు విధించాల్సి వస్తుండగా,భారత ఎగుమతులపై సుంకాలను తగ్గించేలా ఒప్పందాలు చేయడం దేశ ఆర్థిక వ్యవస్థకు, సార్వభౌమత్వానికి నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు.వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధానాలను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే




ప్రజా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అరుణ్‌కుమార్, వనం సుధాకర్,కుంబం సుకన్య, గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్,కార్యదర్శివర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్‌నాయక్, పల్లె మురళి,కమిటీ సభ్యులు డి. రంగా స్వామి,జి. శివాని,జి. లలిత, మియాపూర్ డివిజన్ నాయకులు డి. నర్సింహా, బి. అరుణ, ఇషాక్,ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు కార్మికుల హక్కుల కోసం పోరుబాట!!

● వేతన ఒప్పందం వెంటనే ప్రారంభించాలి ● నాలుగు కార్మిక చట్టాలపై వ్యతిరేకత
● ఆర్‌జీ-1 కార్యాలయం ఎదుట ధర్నా ● జాతీయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 10 (వార్తాప్రభ)**:బొగ్గు గని కార్మికుల హక్కులు, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం జాతీయ కార్మిక సంఘాలు( ఏఐటీయూసీ, ఐఎన్టియుసి, సిఐటియు హెచ్ఎంఎస్) ఐక్య పోరాటానికి శ్రీకారం చుట్టాయి. ఈ మేరకు సోమవారం పన్నెండవ వేతన ఒప్పంద ప్రక్రియను వెంటనే ప్రారంభించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు కార్మిక చట్టాల అమలును బొగ్గు పరిశ్రమల్లో నిలిపివేయాలని స్పష్టం చేస్తూ సింగరేణి ఆర్‌జీ--1 ప్రాంతీయ ప్రధాన కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కార్మికులు ధర్నాలో పాల్గొన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని నాయకులు డిమాండ్ చేశారు. పన్నెండవ వేతన ఒప్పంద ప్రక్రియను జాప్యం చేయడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కార్మికుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా వేతనాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. బొగ్గు పరిశ్రమ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమని నాయకులు గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. నాలుగు కార్మిక చట్టాల వల్ల కార్మికుల హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించే విధంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. సింగరేణి కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతన ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసి కార్మికులకు ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్మికులకు మెరుగైన వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని నాయకులు హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఐక్యంగా ఉద్యమిస్తాయని ప్రకటించారు. ధర్నా సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికులపై భారాన్ని పెంచే విధానాలను ఉపసంహరించుకోవాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా మరిన్ని ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్మికుల డిమాండ్లపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కులు సాధించే వరకు ఐక్య పోరాటం కొనసాగుతుందని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

# నేడు జరిగే సిపిఐ ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయండి- కోమారి హనుమంతరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలంలో నేడు జరిగే ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సుజాతనగర్ సిపిఐ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్ లో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా ఆరు రోజుల నుండి ప్రజా చైతన్య యాత్ర జరుగుతుందని అన్నారు ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా సాగుతున్న యాత్రకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా మేయర్ మూడు గణేష్ సిపిఐ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొంటున్నారు మండలంలోని ప్రతి గ్రామం నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొని ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు మండల సహాయ కార్యదర్శి లావుడియా గోపి ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సుజాతనగర్ టౌన్ సెక్రటరీ బొడ్డు కేశవరావు సిపిఐ నాయకులు వీర్ల దుర్గాప్రసాద్ గద్దం రాజేందర్ తేజ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం..జూనియర్ అసిస్టెంట్ అరెస్ట్

**ఆదిలాబాద్ ఆగస్టు 10(వార్తా ప్రభ ప్రతినిధి**జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో జూ నియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముకీద్ అహ్మద్ /ముఖిద్ హైమద్ (45), ఉద్యో గాలు ఇప్పిస్తానని నమ్మించి పలువురి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసినట్లు బాధితుల ఫిర్యాదు వరకు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందని ఇన్స్పెక్టర్ కె నాగరాజు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూకు హాజరైన అంకోలి గ్రామానికి చెందిన గుగ్గిల లావణ్యను పరిచయం చేసుకున్న నిందితుడు.. మహాత్మా జ్యోతిబా పూలే హాస్టల్‌లో వార్డెన్ ఉద్యోగం లేదా ఇతర శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.1 లక్ష డిమాండ్ చేశాడు. దీంతో లావణ్య తన మామతో కలిసి ఎంఈఓ కార్యాలయం ఎదుట నిందితుడికి రూ.45,000 అందజేసింది.అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. అయితే ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు.

## వార్తా ప్రభ

# హైదరాబాద్

# నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జగదీశ్వర్ గౌడ్.



**కూకట్ పల్లి, ఆగస్ట్10(వార్తాప్రభ)**:ఆషాడ మాసం చివరి ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ డివిజన్ హనుమాన్ నగర్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరిగింది.మందుల శివకుమార్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్ల శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్ గౌడ్ నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ శాలువతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల శివకుమార్,హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు విటల్,ఏక్నాథ్ దున్నే, పరమేష్ గౌడ్,టైల్స్ శ్రీనివాస్,సోపాన్ రావు,వెంకటేష్,విష్ణు,అరుణ్ చంద్రశేఖర్,వీరేష్ లోహిత్ కాలనీమాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై త్రివర్ణం!!

● దేశం కోసం ప్రతి ఒక్కరూ
● దేశభక్తి స్ఫూర్తి పెంపొందించాలి
● దేశభక్తి చాటిన బిజేపీ,హర్ ఘర్ తిరంగాకు పిలుపు



**పెద్దపల్లి/గోదావరిఖని, ఆగస్టు 10 (వార్తాప్రభ)**:సోమవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కొమ్మల స్వామి ఆధ్వర్యంలో, అపర్ణ నేతృత్వంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశభక్తి అనేది కేవలం నినాదాలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబం నుంచి ప్రతిబింబించాలని అన్నారు. దేశం కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా జాతీయ జెండాపై గౌరవభావాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం దేశ ఐక్యతకు, దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువతతో పాటు ప్రతి కుటుంబం జాతీయ స్ఫూర్తిని చాటేలా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని దేశభక్తి నినాదాలతో కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. త్రివర్ణ పతాకం ప్రతి ఇంటి గడపపై రెపరెపలాడేలా ప్రజలు ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని స్పష్టం చేశారు

# వైభవంగా ముత్యాలమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు, కాలనీవాసులు ప్రత్యేక పూజలు నిర్వహించిన వెల్ఫేర్ అసోసియేషన్ మరియు ఆలయ కమిటీ ప్రతినిధులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10, (వార్తాప్రభ) :** హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో బోనాల మహోత్సవాలు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పవిత్రమైన ఉత్సవాలలో కాలనీకి చెందిన మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిన బోనాలతో కాలనీ వీధుల్లో అమ్మవారి ఊరేగింపును కోలాహలంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకుని అమ్మవారికి నిష్ఠతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా రాఘవేంద్ర కాలనీ అంతటా పండగ వాతావరణం సంతరించుకుంది. మంగళవాయిద్యాలు, భక్తుల శివసత్తుల సిగాలు, భక్తి పాటలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అమ్మవారి దివ్య దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో నిలబడి దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.ఈ బోనాల మహోత్సవాల్లో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంట సిద్దిరాములు, ఆలయ కమిటీ చైర్మన్ టి. రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి సిహెచ్. రాజులతో పాటు కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## జగన్ వర్సెస్ పవన్... ఎపుడు ఎక్కడ ?

ఏపీ రాజకీయాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే కూటమిలో పెద్దన్న అయిన టీడీపీతోనే వైసీపీ ఢీ కొడుతోంది. అందులో రెండవ పెద్ద పార్టీ మిత్రపక్షంగా ఉన్న జనసేన ఊరు తలవడం లేదు, ఇక బీజేపీ గురించి వైసీపీ పెద్దగా ఎపుడూ మాట్లాడింది లేదు, విమర్శలు చేసింది లేదు అనే అంటారు. మరి వైసీపీ ఈ రకంగా వ్యూహ రచన చేయడం వెనక కారణాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. నిజానికి వైసీపీని కూటమిలోని మూడు పార్టీలూ కలసి కట్టుగా ఓడించాయి. ఏదైనా విమర్శ చేయాల్సి వస్తే మూడు పార్టీలూ గట్టిగానే చేస్తాయి. ఏ మాత్రం స్పేర్ చేయవు కూడా. కానీ వైసీపీ మాత్రం కూటమిలోని పార్టీలను ఎంచుకుని మరీ తమ రాజకీయ విమర్శలకు పదును పెడుతోంది.ఇక జనసేన విషయానికి వస్తే ఎందుకో వైసీపీ ఈ మధ్య పెద్దగా స్పందించడం లేదు. బహుశా 2024 కి ముందు అధికారంలో ఉన్నపుడు పవన్ ని గట్టిగా టార్గెట్ చేసి ఆ సామాజిక వర్గం ఆగ్రహానికి గురి అయ్యామన్న ముందు జాగ్రత్త కాబోలు అని అంటున్నారు. అంతే కాదు ప్రభుత్వంలో పెద్దన్నగా టీడీపీ ఉందని ఆ పార్టీ నిర్ణయాలే అమలు అవుతున్నాయని అందువల్ల జనసేనను ఊరకే అని నాలుగు తిని ఆ పార్టీతో పెట్టుకోవడం ఎందుకొచ్చినది అన్న రాజకీయ తెలివిడితో కూడా ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అని అంటున్నారు.అంతే కాదు జనసేన మంత్రుల శాఖ మీద కూడా వైసీపీ ఇప్పటిదాకా విమర్శలు చేసింది లేదు, పవన్ చేతిలో అయిదు శాఖలు ఉన్నాయి. అలాగే నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా కీలక శాఖలనే చూస్తున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ శాఖల జోలికి ఏ మాత్రం పోవడం లేదు, మరో వైపు ఈ శాఖలలో ఆ మంత్రులు బాగానే పనిచేస్తున్నారు అని అంటున్నారు. దాంతో కూడా జనసేన వైపే వైసీపీ చూడడం లేదని అంటోంది. అదే ఏ చిన్న తప్పు జరిగినా టీడీపీ మంత్రుల శాఖల మీద మాత్రం రాజకీయ రాద్ధాంతం చేస్తోంది అని గుర్తు చేస్తున్నారు. అంటే వైసీపీ ఒక వైపే చూస్తోంది అని అంటున్నారు.జనసేనను వైసీపీ ఈ విధంగా పక్కన పెట్టడం వెనక రాజకీయ వ్యూహాలే ఉన్నాయని అంటున్నారు. 2024 ఎన్నికలు వేరు, 2029 ఎన్నికలు వేరు అని అంటున్నారు. రాజకీయాల్లో ఎపుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అని అంటారు. అందువల్ల తమ శాశ్వత ప్రత్యర్థిగా టీడీపీనే వైసీపీ ఎంచుకుంది అని అంటున్నారు. టీడీపీ అంటే ఒంటి కాలు మీద వైసీపీ లేస్తుంది. మిగిలిన కూటమి పార్టీల మీద ఆ స్పీడ్ అసలు చూపించడం లేదు అంటే అది పక్కా రాజకీయ ఎత్తుగడగానే చూస్తున్నారు. గతంలో వైసీపీ ఈ విధంగా వ్యవహరించలేదు అని కూడా అంటున్నారు. ఒకేసారి ఒకరిని మించి ఎక్కువ మంది ప్రత్యర్థులను తయారు చేసుకుని వారందరినీ అనేస్తూ వారి నుంచి వచ్చే విమర్శల జడివానలో తడిసిపోతూ ఉక్కిరిబిక్కిరి అయ్యేదని చెబుతున్నారు.ఈ క్రమంలో జగన్ ఎక్కడికి బహిరంగ సభలు నిర్వహించినా లేదా పర్యటనలు చేసినా మీడియా మీటింగ్స్ పెట్టినా చంద్రబాబు లోకేష్ ల మీదనే గట్టిగా ఫోకస్ పెడుతున్నారు. గతంలో మాదిరిగా పవన్ ని దత్తపుత్రుడు ట్యాగ్ పెట్టి విమర్శలు అయితే చేయడం లేదు, మరి జగన్ ఒకటి అంటే అటు నుంచి కూడా రీ సౌండ్ వస్తుంది. అలా జగన్ వర్సెస్ పవన్ అన్నట్లుగా ఏపీ రాజకీయం హీటెక్కడం ఖాయం. కానీ అది మాత్రం ఇటీవల కాలంలో జరగడం లేదు, ఇంతకీ అలాంటి సందర్భం వస్తుందా లేదా ఇక వైసీపీ కొత్త వ్యూహాలలో భాగంగా ఇదంతా అలా సాగిపోతుందా అంటే వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

# నేతన్న నేస్తం.. ఇన్‌చార్జి వసూళ్ల పర్వం?

**● పథకం ఇప్పించేందుకు ముందుగానే ఒక్కొక్కరి నుంచి రూ.4 వేల వసూళ్ల ఆరోపణలు? ● పాలాభిషేకం పేరుతో మరోసారి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు వసూళ్ల ఆరోపణలు? ● నేత పని లేక పేదరికంలో ఉన్న నేతన్నలపై అదనపు భారం.. సమగ్ర విచారణకు డిమాండ్.**

**మచిలీపట్నం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలో నేతన్న నేస్తం పథకం కింద ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం నేతన్నలకు ఊరట కలిగిస్తుండగా.. మరోవైపు పథకం ఇప్పించేందుకు ముందుగానే డబ్బులు తీసుకున్నారనీ, అనంతరం పాలాభిషేకం కార్యక్రమం పేరుతో మరోసారి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మచిలీపట్నం గొడుగుపేట 39వ డివిజన్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి పాలాభిషేక కార్యక్రమం సందర్భంగా డివిజన్ ఇన్‌చార్జిపై ఈ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.నేతన్న నేస్తం పథకం కింద నేత పని చేసే వారికి ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సాయం అందించిన నేపథ్యంలో ముఖ్యమంత్రికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడంలో వచ్చిన ఆరోపణలపై వాస్తవాలను నిగ్గు తేల్చాలి. అయితే ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందేలా చేస్తామని చెబుతూ ఒక్కొక్క నేతన్న నుంచి ముందుగానే రూ.4 వేల చొప్పున తీసుకున్నట్లు కొంతమంది నేతన్నలు ఆరోపిస్తున్నారు. పథకం సొమ్ము అందిన అనంతరం పాలాభిషేక కార్యక్రమం నిర్వహణ పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు మరోసారి వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.అసలే నేత పని సరిగా లేక ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న నేతన్నల నుంచి పథకం ఇప్పించే పేరుతో ముందుగానే డబ్బులు తీసుకోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంటే.. ఆ సాయం పూర్తిగా లబ్ధిదారులకే దక్కాల్సిందిపోయి, పథకం ఇప్పించే పేరుతో ముందస్తు వసూళ్లు, కార్యక్రమాల పేరుతో అదనపు వసూళ్లు చేయడం ఎంతవరకు సమంజసమని నేతన్నలు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. నేతన్న నేస్తం పథకం ఉద్దేశం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేత కార్మికులకు అండగా నిలవడమేనని, అలాంటి పథకంలో లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు రావడం ఆందోళన కలిగించే అంశమని పలువురు పేర్కొంటున్నారు. నేతన్నలు ఈ వ్యవహారంపై ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడానికి సంతోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలికి తీయాలి.

# డిఎస్సీ అక్రమాలపై విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**● ర్యాలీని అడ్డుకోవడంతో రోడ్డుపై బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ● సీబీఐ విచారణకు డిమాండ్.. అడుగడుగునా పోలీసుల ఆంక్షలు ● ర్యాలీకి పోటెత్తిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు**







**ఆత్మకూరు ఆగస్టు 10 (వార్తాప్రభ ప్రతినిధి)** గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో క్రీడాకారుల కోటా కింద ఉపాధ్యాయుల నియామకాల్లో అనేక అవకతవకలు జరిగాయని వీటిపై సమగ్రంగా సీబీఐ విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి విక్రమ్‌రెడ్డి డిమాండ్ చేశారు. విచారణ పూర్తయ్యే వరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పదవికి రాజీనామా చేసి పక్కకు తప్పుకోవాలని కోరారు.డీఎస్సీ క్రీడా కోటా నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆత్మకూరులో నాలుగు రోజులపాటు నిర్వహించిన రిలే నిరాహార దీక్షల అనంతరం సోమవారం మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీకి ముందస్తు అనుమతులు తీసుకున్నామని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.తొలుత మేకపాటి విక్రమ్‌రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీ ప్రారంభించారు.భారీ సంఖ్యలో ప్రజలు పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొనడంతో బస్టాండ్ పరిసరాల్లో సందడి నెలకొంది.ర్యాలీ కొంతదూరం సాగిన అనంతరం జేఆర్‌పేట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు నిలిపివేయడంతో నాయకులు పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ముందస్తుగా అనుమతులు ఉన్నప్పటికీ ర్యాలీని ఎందుకు అడ్డుకుంటున్నారని నాయకులు పోలీసులను ప్రశ్నించారు. శాంతియుతంగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించేందుకు కూడా అనుమతించకపోవడం ఏమిటని నిలదీశారు.పోలీసుల తీరును నిరసిస్తూ మేకపాటి విక్రమ్‌రెడ్డి బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి మహిళా నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ నాయకులు మహిళలు రోడ్డుపై కూర్చొని ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. అక్రమాలు జరగలేదని ప్రభుత్వం భావిస్తే స్వతంత్ర దర్యాప్తుకు ఎందుకు వెనుకాడుతోందని నిలదీశారు.డీఎస్సీ క్రీడాకారుల కోటాలో నియామకాలకు కొత్త జీవోలు తీసుకువచ్చి అక్రమాలకు పాల్పడ్డారని మేకపాటి ఆరోపించారు.మూడు నెలల క్రితమే మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డీఎస్సీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారని గుర్తుచేశారు.అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం తోనే వైఎస్సార్‌సీపీ ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వచ్చిందన్నారు.ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే వారిని అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం పోలీసులు ప్రజల గొంతును అణచివేయలేరని మేకపాటి అన్నారు."ఎల్లకాలం ఇదే ప్రభుత్వం అధికారంలో ఉండదు. ప్రభుత్వాలు మారుతాయి. అధికారులు మాత్రం వ్యవస్థలో ఉంటారు.ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలే సమాధానం చెబుతారు" అని హెచ్చరించారు.ఆత్మకూరు పట్టణం మీదుగా ఎలాంటి అనుమతులు లేకుండా భారీ టిప్పర్లలో ఇసుక గ్రావెల్ తరలిపోతున్నా పట్టించుకోని పోలీసులు ముందస్తు అనుమతులు తీసుకుని శాంతియుతంగా నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ర్యాలీని మాత్రం అడ్డుకోవడం ఏమిటని మేకపాటి ప్రశ్నించారు.నిబంధనలు ఉంటే అందరికీ సమానంగా వర్తింపజేయాలని ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల కార్యక్రమాలకు మాత్రమే నిబంధనలను వర్తింపజేయడంసరికాదన్నారు .అనుమతులు లేకుండా భారీ టిప్పర్లు తిరుగుతున్నప్పుడు కనిపించని నిబంధనలు విద్యార్థులు నిరుద్యోగుల భవిష్యత్తు కోసం మేము ర్యాలీ చేస్తుంటే ఎందుకు గుర్తుకొస్తున్నాయి ప్రజల కోసం పోరాడే హక్కు మాకు లేదా?" అని మేకపాటి ప్రశ్నించారు.ఇదే సమయంలో పోలీసులు ఆందోళనకారుల మధ్య కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించడంతో పోలీసులు వెనక్కి తగ్గి ఆర్డీవో కార్యాలయానికి 50 మంది మాత్రమే వెళ్లి వినతిపత్రం అందజేయవచ్చని సీఐ గంగాధర్ తెలిపారు.దీంతో 50 మంది నాయకులు కార్యకర్తలు ఆర్డీవో కార్యాలయం వైపు బయలుదేరగా పార్టీ క్యాడర్ వారిని అనుసరించింది.బీఎస్సార్ సెంటర్ వద్ద పోలీసులు మరోసారి నాయకులను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా సీఐ గంగాధర్‌కు మేకపాటి విక్రమ్‌రెడ్డితో పాటు పలువురు నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను కార్యకర్తలు తొలగిస్తూ ముందుకు సాగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీస్‌స్టేషన్ సమీపంలో పోలీసులు అందరినీ నిలిపివేసి కొద్దిమందిని మాత్రమే ఆర్డీవో కార్యాలయానికి వెళ్లేందుకు అనుమతిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మేకపాటి మాట్లాడుతూ డీఎస్సీ క్రీడా కోటా నియామకాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు నిరుద్యోగుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాన్ని రాజకీయంగా చూడకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత మంత్రి పక్కకు తప్పుకోవాలని అన్నారు.కేంద్ర స్థాయిలో నీట్ పరీక్షకు సంబంధించి అవకతవకల ఆరోపణలు వచ్చిన సందర్భంలో బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి రాజీనామా చేసిన విషయాన్ని మేకపాటి గుర్తుచేశారు. అనంతరం మళ్లీ పరీక్ష నిర్వహించారని అన్నారు. తాము డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర పాలకులు కూడా బాధ్యత జవాబుదారీతనాన్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు.డీఎస్సీపై సీబీఐ విచారణ జరిపి 30 రోజుల్లో వాస్తవాలను ప్రజల ముందుంచాలని మేకపాటి డిమాండ్ చేశారు.అక్రమాలు జరిగితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అవకతవకలు జరగలేదని తేలితే అదే విషయాన్ని ప్రభుత్వం ప్రజల ముందు స్పష్టం చేయాలని అన్నారు.ప్రజల్లో ప్రభుత్వంపై ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత ఉందని రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో సమాధానం చెబుతారని పేర్కొన్నారు. విద్యార్థులు నిరుద్యోగుల న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతుందని మేకపాటి విక్రమ్‌రెడ్డి స్పష్టం చేశారు.

## వైద్య విద్యార్థిని ప్రియాంక కు న్యాయం చేయాలి

**ఇబ్రహీంపట్నంలో విద్యార్థుల కొవ్వొత్తుల నిరసన**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు10(వార్తా ప్రభ ప్రతినిధి):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఈనెల 3న మృతి చెందిన వైద్య విద్యార్థిని ప్రియాంక సంఘటనలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని ఇబ్రహీంపట్నంలో విద్యార్థులు కొవ్వొత్తులు తెలిపారు. ఐ న్యూస్ ఛానల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని నిరసన తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10(వార్తా ప్రభ ప్రతినిధి):** కేతనకొండ గ్రామంలో ఇబ్రహీంపట్నం రూరల్ మండలం బిజెపి అధ్యక్షులు పయ్యావుల జయలక్ష్మి రాము అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నేతలు కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో రాష్ట్రంలో బీజేపీ మాధవ్ నాయకత్వంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గంపసంతలు గణపతి, నరాల శెట్టి రమేష్ నప్పా, హరిబాబు కొరివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సూర్య గ్లోబల్ స్కూల్ తరుపున అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పణ...



**పెనుగంచిప్రోలు - ఆగస్టు 10( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సోమవారం సూర్య గ్లోబల్ స్కూల్ యాజమాన్యం మరియు సిబ్బంది ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో సారె సమర్పించారు.వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి సారెను అమ్మవారికి అందజేశారు,అనంతరం సారె తీసుకువచ్చిన వారికి వేద పండితుల ఆశీర్వచనం, అన్నప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, నవీన్, దేవస్థానం చైర్మన్ చుంచు రమేష్, స్కూల్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ కు హుండీ ద్వారా 50,116 రూపాయలు విరాళం



**పెనుగంచిప్రోలు - ఆగస్టు - 10(వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లోకృష్ణాజిల్లా, పామర్రు మండల వాస్తవ్యులు శ్రీమతి కంతేటి లక్ష్మీ తరుణి, శ్రీకాంత్ దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కార్యనిర్వాహణ అధికారి జివిడిఎన్ లీలా కుమార్ సూచనల మేరకు వారు ఈ హుండీ ద్వారా 50,116 రూపాయలు విరాళంగా ఇచ్చినారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్ర సా దాలు అందజేశారు..

## రెడ్డిగూడెంలో ఘనంగా సినీ హీరో మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు






**రెడ్డిగూడెం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెంలో సినీ హీరో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ కుమారుడు హీరో మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.రెడ్డిగూడెం గ్రామ నాటి రంగస్థలం హీరో చాట్ల వెంకటరత్నం సహాయంతో నేటి సూపర్ స్టార్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. రెడ్డిగూడెంలో.. దళితవాడ తూర్పు గూడెం నందు.. అభ్యుదయ యువశక్తి సంఘం వారి.. వృద్ధాశ్రమంలో రెడ్డిగూడెం మాజీ ఆటో యూనియన్ ప్రెసి డెంట్ అయిన నాటి రంగస్థలం కళాకారుడు హీరో చాట్ల వెంకటరత్నం సహాయ సహకారంతో... వారి చేతుల మీద గానే అనాథ నిరుపేద వృద్ధులు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో... అభ్యుదయ యువ శక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. మా చిన్ననాటి రంగస్థలం కళాకారుడు హీరో అయిన మా అభిమాని చాట్ల వెంకటరత్నం తన అభిమాన హీరో సూపర్ స్టార్ కృష్ణ తనయుడు ప్రిన్స్ సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమము నిర్వహించడం చాలా సంతోషదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా హీరో మహేష్ బాబు తన కుటుంబం సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమని, అనేకమందికి స్ఫూర్తిదాయకమని.. తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చింతిరాల వెంకటేశ్వరరావు, కోశాధికారి తాళ్లూరు ఝాన్సీ, తూర్పు గూడెం గ్రామ పెద్ద కంచర్ల రామారావు , మహేష్ బాబు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని ఢీ కొట్టిన ఆటో ఒకరు మృతి

**తీవ్ర గాయాలతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు**



**చేజర్ల ఆగష్టు 10 (వార్తాప్రభ)** చేజర్ల మండలం పుట్టుపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాజా రంతుల్లా అనే వ్యక్తి తన సొంత ఆటోలో ఫ్యామిలీతో కలిసి నెల్లూరుకు షాపింగ్ కి వెళ్లి తిరుగు ప్రయాణంలో చేజర్ల మండలం చిత్తలూరు దగ్గర ఉన్న రెడ్డిగుంట వాగు దగ్గర ఒక అడవి పందిని ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడి ఆటో నడుపుతున్న షేక్ ఖాజా రంతుల్లా అనే వ్యక్తి తలకు తీవ్రమైన గాయం తగలడంతో పొదలకూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకుపోగా అక్కడ డాక్టర్ చూసి అతను మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులకు తెలపడం జరిగినది.తరువాత చేజర్ల పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్సై కేసు నమోదు చేసారు.ఈ ఘటన ఆదివారం రాత్రి 8.30 గంటలకు జరిగినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నట్లు వారు కూడా ఈ ఆటోలో ఉండటంతో వారికి కూడా కాళ్ళు చేతులలకు తీవ్రమైన గాయాలు అయి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.మృతుడికి గల వయస్సు 40 సంవత్సరాలు.

## కొండపల్లిలో అధ్యక్షుడు మాధవ్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రభ : కొండపల్లి పట్టణ బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి ఆధ్వర్యంలో నేతలు కేక్ కట్ చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఆ భగవంతుని దీవెనలతో రాష్ట్రంలో బీజేపీ మాధవ్ నాయకత్వంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఈర్ల పరమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రేగళ్ల రఘునాథరెడ్డి, కూనాల యుగంధర్, రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ తిరుపతమ్మ కు బోనాలు సమర్పించిన రజకులు



**పెనుగంచిప్రోలు - ఆగస్టు10 (వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో గత ఏడు దశాబ్దాలుగా గ్రామం లోశ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి కి రజకులు సేవకులు ఆదివారం అమ్మవారి కి సారె సమర్పించినారు ముందుగా గ్రామ దేవత గోల్కొండ ముత్యాలమ్మ కు రేగండ్ల రవికుమార్ ఆధ్వర్యంలో బోనాలు సమర్పించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ రజకులు రేగండ్లశ్రీనివాసరావు రేగండ్ల నాగేశ్వరరావు రేగండ్ల హనుమంతరావు రేగండ్ల వెంకటేష్ కోడి సీతారామయ్య రేగండ్ల గోపాలరావు మహిళా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

# పెద్దతుమ్మిడిలో తాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి

- ఓవర్‌హెడ్ నీటి నిల్వ ట్యాంకుల శుభ్రత, మరమ్మతులు వెంటనే చేపట్టాలి.
- ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు నిరంతరంగా అందేలా చర్యలు.
- జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి

**మచిలీపట్నం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని నిరంతరంగా అందించడమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి ఆదేశించారు. బంటుమిల్లి మండలం పెద్దతుమ్మిడి గ్రామ పంచాయతీని ఆదివారం సందర్శించిన ఆమె గ్రామంలోని తాగునీటి పథకాలు, చెరువులు, నీటి నిల్వ ట్యాంకుల నిర్వహణ, శుభ్రత, మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి వనరులు, నీటి సరఫరా వ్యవస్థలు, పైపులైన్లు, నీటి నిల్వ ట్యాంకుల పరిస్థితిని ఆమె పరిశీలించారు. ప్రజలకు అందుతున్న తాగునీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా లోపాలు గుర్తిస్తే వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

**ట్యాంకుల శుభ్రతకు ప్రాధాన్యం** నీటి నిల్వ ట్యాంకులను నిర్ణీత వ్యవధిలో తప్పనిసరిగా శుభ్రపరచాలని, వాటిలో మురుగు, చెత్త పేరుకుపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ధనలక్ష్మి సూచించారు. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన నీరు అందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు, పైపులైన్లలో లీకేజీలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేయాలని ఆదేశించారు.తాగునీటి పథకాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి వనరుల వద్ద అపరిశుభ్రతకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి వనరులు కలుషితం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.





**చెరువుల పరిరక్షణకు చర్యలు** అనంతరం గ్రామంలోని చెరువులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి, వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చెరువుల గట్లకు, నీటి ప్రవాహ మార్గాలకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ అవసరాలకు ఉపయోగపడే నీటి వనరులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామంలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుతున్న మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలు తీవ్రరూపం దాల్చకముందే గుర్తించి పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని ధనలక్ష్మి స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీ పరిధిలోని తాగునీటి పథకాలు, నీటి నిల్వ ట్యాంకులు, పైపులైన్లు, చెరువుల నిర్వహణపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా వేసవి, వర్షాకాలాల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని, అందువల్ల తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని పేర్కొన్నారు.ఈ పర్యటనలో సంబంధిత పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటి సరఫరా విభాగం సహాయ ఇంజనీర్, ప్రత్యేక అధికారి, వ్యక్తిగత సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులో నాణ్యమైన పరిష్కారం చూపాలి

**మీకోసం కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**



**మచిలీపట్నం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజల నుంచి అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక--మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీదారుడి సమస్యను ఓపికగా ఆలకించి, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై వాకా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు.అధికారుల వద్దకు చేరిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## తపాలా శాఖ ద్వారా అంతర్జాతీయ పోస్టల్ సేవలు.



**మచిలీపట్నం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) సందర్భంగా విదేశాల్లో నివసిస్తున్న సోదరులు, సోదరీమణులు, బంధువులు, ఆత్మీయులకు రాఖీలు, శుభాకాంక్షల సందేశాలు, బహుమతులు పంపించేందుకు భారత తపాలా శాఖ ద్వారా అంతర్జాతీయ పోస్టల్ సేవలు అందుబాటులో ఉన్నాయని మచిలీపట్నం డివిజన్ తపాలా శాఖ అధికారులు తెలిపారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా విదేశాల్లో ఉన్న తమ ఆత్మీయులకు రాఖీలు, బహుమతులు పంపించేందుకు అంతర్జాతీయ స్పీడ్ పోస్ట్, అంతర్జాతీయ పార్సిల్ సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా తమ సమీపంలోని తపాలా కార్యాలయం, శాఖా తపాలా కార్యాలయాన్ని సంప్రదించి విదేశాలకు రాఖీలు, బహుమతులు, ఇతర అనుమతించబడిన వస్తువులను పంపించుకోవచ్చని తెలిపారు.దూర దేశాల్లో ఉన్న తమ ఆత్మీయులతో రాఖీ పండుగ ఆనందాన్ని పంచుకునేందుకు తపాలా శాఖ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్పీడ్ పోస్ట్ ద్వారా వేగవంతమైన అంతర్జాతీయ మెయిల్ సేవలను పొందవచ్చని, అంతర్జాతీయ పార్సిల్ సేవ ద్వారా నిబంధనలకు లోబడి వివిధ రకాల అనుమతించబడిన వస్తువులను విదేశాలకు పంపించవచ్చని తెలిపారు.ఈ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మచిలీపట్నం డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ కోరారు.

# ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో ఇద్దరు యువకుల అరెస్ట్

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**నిందితుల నుంచి ఆటో, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం**

**మచిలీపట్నం ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇద్దరు మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడినట్లు నమోదైన కేసులో ఇద్దరు యువకులను బందరు తాలూకా పోలీసులు అరెస్ట్ చేసినట్లు కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. బందరు రూరల్ మండలం శారదానగర్‌కు చెందిన మద్దాల శ్యాంకిరణ్ (20), కొక్కిలిగడ్డ సిద్దు (20)లను ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. ఘటనపై బందరు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.బందరు ఉపవిభాగ పోలీసు అధికారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో రుద్రవరం గ్రామంలోని నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీ వద్ద ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వారి వద్ద నుంచి



ఏపీ39డబ్ల్యూఎన్6350 నంబరు గల ఆటోతో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్ట్ చేసిన నిందితులను తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు

## ఘనంగా యు టీ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం....



**పెనుగంచిప్రోలు - ఆగస్టు 10( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలంలోని కె వి ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగంచిప్రోలు వద్ద ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యుటిఎఫ్ జెండా ను సీనియర్ నాయకులు దైద దానయ్య చేతుల మీదుగా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందం భారతి మరియు చాగర్ల రామారావు, జిల్లా కార్యదర్శి షేక్ ఫ్రైమర్, యూటీఎఫ్ మాజీ అధ్యక్షులు నల్లపు నేని సుబ్రహ్మణ్యస్వామి బి లింగయ్య జామా మోహన్ రావు,ఝాన్సీ యుటిఎఫ్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఫ్రైమర్ మాట్లాడుతూ ఉద్యోగులకు జులై 2023 నుండి అమలు కావలసిన పి.ఆర్.సి నేటికిని అమలు చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఇప్పటికే మూడు సంవత్సరాలు ఉద్యోగ వర్గాలు నష్టపోయాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సత్వరమే ఇంటీరియం రిలీఫ్ 30 శాతాన్ని ప్రకటించాలని, ఉద్యోగులకు రావలసిన బకాయిలను మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు సత్వరమే విడుదల చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావలసిన గ్రాట్యూటీ కమ్యూటేషన్లు కూడా విడుదల చేయాలని, అంతేకాక నెలల తరబడి పెండింగ్లో ఉంచబడిన మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు..

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించిన చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు కర్లపూడి జోగారావు.



**జవహర్ నగర్, ఆగస్టు 10:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్లోభారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, రాష్ట్ర మరియు జిల్లా పార్టీ సూచనలతో నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా, సోమవారం నాడు భారతీయ జనతా పార్టీ చంద్రపురి కాలనీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మోహన్‌రావు కాలనీలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షులు కర్లపూడి జోగారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ రూరల్ జిల్లా కార్యదర్శి మరియు తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ బోడ శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు.మనకు లభించిన స్వాతంత్ర్యం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు, దేశ సమైక్యతను కాపాడాల్సిన గొప్ప బాధ్యత కూడా. మన త్రివర్ణ పతాకం దేశ ఐక్యతకు, అఖండతకు, కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. ప్రతి ఇంటిపై తిరంగా ఎగురవేస్తూ, ప్రతి హృదయంలో దేశభక్తి చాటుతు జెండాను ఎగురవేయాలి. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలి" అని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, "భారత్ మాతాకీ జై" "వందే మాతరం" నినాదాలతో పరిసరాలు మార్మోగాయి.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, రాష్ట్ర నాయకులు సంతోష్ గుప్తా, రాంబాబు, చంద్రపురి కాలనీ డివిజన్ తిరంగా ర్యాలీ కన్వీనర్ మహేష్ గౌడ్, కో-కన్వీనర్లు గిరి, కత్తుల వెంకన్న, సందీప్ ముదిరాజ్, మల్లికార్జున్ గౌడ్, మహిళా మోర్చా సెక్రటరీ మాధవి, లక్ష్మి రెడ్డి,రాజేశ్వరమ్మ, క్రాంతి, దయాకర్, సాయి, రామకృష్ణ మూర్తి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్ సంబరాలు పోస్టర్ ఆవిష్కరణ




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 10(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి, శాస్త్ర, సాంకేతికతపై అవగాహన కల్పించడానికి, సైన్స్ పట్ల అభిరుచిని పెంచడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు వి.మురళీ మోహన్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ కమిటీ సమావేశం స్థానిక డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ మామిడి సీతారామారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుంచి ఉపాధ్యాయులు, విద్యా సంస్థల సహకారంతో చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది కూడా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 27న పాఠశాల స్థాయి పోటీలు, సెప్టెంబర్ 11న మండల స్థాయి, సెప్టెంబర్ 27న జిల్లా స్థాయి, నవంబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంబరాల్లో పాల్గొనేందుకు 8, 9, 10 తరగతుల విద్యార్థులు అర్హులన్నారు. ప్రతి తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని ఎంపిక చేసి ముగ్గురు సభ్యులతో మండల స్థాయి పోటీలకు పంపాలని సూచించారు. అనంతరం చెకుముకి సైన్స్ సంబరాలు -- 2026 వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు, ఎ.యలమందయ్య, ఎస్.వి.ఎస్.ఎస్.ప్రసాద్, ఎస్.కె.సర్దార్ సాహెబ్, సిహెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిటిషనర్ ఎంపీ గురుమూర్తి కోర్టుకు స్వయంగా హాజరు కావాలి

**సాక్ష్యం రికార్డ్ చేయాలి -న్యాయమూర్తి శ్రీ ఎస్ శ్రీకాంత్ ఆదేశం.**

**సాయికృష్ణ అదృశ్యం కేసులో డిజిపి, సిపి, ఎసిపిలను ప్రతివాదులుగా చేర్చేందుకు పిటీషన్ అనుమతి**

**విజయవాడ లీగల్, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణలంకకు చెందిన కాపు యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు రాష్ట్రంలో సంచలనం కలిగించిన విషయం విదితమే. ఈ కేసులో రాష్ట్ర డిజిపి హరీశ్‌కుమార్ గుప్తా, విజయవాడ సిపి ఎస్‌వి రాజశేఖర్‌బాబు, ఎసిపి యం.మానసలను ప్రతివాదులుగా చేర్చి, వారిని విచారించాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి విజయవాడలోని 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు. ఆయన తరపున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒగ్గు గవాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తున్నారు. సోమవారం న్యాయస్థానంలో న్యాయవాది ఒగ్గు గవాస్కర్ వాదనలు వినిపిస్తూ రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఈ కేసులో ఒక వ్యక్తిని కనిపించకుండా చేయడమే కాకుండా, బూడిద కూడా కనిపించని పరిస్థితి ఏర్పడిందని, అతని తల్లికి బూడిద కూడా ఇవ్వలేని పరిస్థితిలో కేసు విచారణ సాగుతుందన్నారు. మాజీ సిఐ నాగరాజుతోపాటు యీ ముగ్గురు కూడా నిందితులేనని, సాక్ష్యాలు తారుమారు చేశారని, నిందితుడిని కాపాడే ప్రయత్నం చేశారన్నారు. మే 28వ తేదీన సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి, పిన్ని కనకదుర్గ కలసి ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా సమాచారం తెలియపర్చినా, ఎటువంటి చర్యలు తీసుకోలేదని సాక్ష్యాధారాల ద్వారా న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. డిజిపి తరుపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ యంపి గురుమూర్తికి ఈ కేసుకు ఎటువంటి సంబంధం లేదని, పిటీషన్ విచారణకు అర్హత లేదని వాదించారు. దీనిపై డిఫెన్స్ న్యాయవాది ఒగ్గు గవాస్కర్ వాదనలు వినిపిస్తూ ఆర్టికల్ 21కు విరుద్ధంగా కేసు ఉందని తెలియజేస్తూ, ఇలాంటి కేసులలో ఎవరైనా పిటీషన్ దాఖలు చేయవచ్చని పేర్కొంటూ, యంపి గురుమూర్తి పిటీషన్ దాఖలు చేసే అర్హత ఉందని, ఇది సమాజానికి సంబంధించిన విషయమని తెలియజేస్తూ, సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను న్యాయమూర్తికి దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పిటీషన్‌ను అనుమతించారు. అనంతరం పిటీషనర్ యంపి గురుమూర్తి స్వయంగా న్యాయస్థానంలో హాజరవ్వాలని, ఆయన సాక్ష్యాన్ని రికార్డు చేయాలని ఆదేశిస్తూ, విచారణను గౌరవ న్యాయమూర్తి ఎస్.శ్రీకాంత్ ఈనెల 17వ తేదీకి వాయిదా వేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అపూర్వ ఘనస్వాగతం ...





**ఏలూరు/కలిదిండి, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కలిదిండి మండలం కలిదిండి గ్రామంలో సోమవారం రాజముద్రతో పొందుపరిచిన పట్టాదారుపాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ముందుగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాదు లు పూలమొక్కలను అందించి రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదరంగా ఆహ్వానం పలికారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, సొంగా రోషన్ కుమార్, వెనిగండ్ల రాము, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఐజి జి.వి.జి. అశోక్ కుమార్, ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీఫ్ రెడ్డి, ఏపి అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీ ఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జుత్తుగ నాగరాజు, మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ లు ప్రభృతులు ముఖ్యమంత్రికి పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతీ ఒక్కరినీ పేరుపేరున పలకరించారు.

## కె.వి.ఆర్.జెడ్.పి.హెచ్. స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం



**పెనుగంచిప్రోలు - ఆగస్టు 10 ( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లోనీ కెవిఆర్ జడ్.పి. హెచ్ స్కూల్ 1990-94 లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కంఠంమనేని ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించు కున్నారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెల్లప్రోలు శేఖర్ బాబు, ఎల్ఐసి గోపాలరావు, ఏలూరి శ్రీనివాసరావు, కర్ల రమేష్ బాబు, బండి సైదేశ్, జొన్నలగడ్డ సత్యనారాయణ, సిరిపురం లక్ష్మీనారాయణ, మరియు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమేళం ఘనంగా నిర్వహించారు.

## మరణించిన సంఘ సభ్యునికి అంత్యక్రియల నిమిత్తం రూ10,000 కేడిసిసి బ్యాంక్ ఆర్థిక సాయం



**కృత్తివెన్ను ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొమాళ్ళపూడి సంఘ సభ్యుడు మరియు అప్పుదారుడైన యర్రంశెట్టి చిన వీర రాఘవయ్య మరణించినందున వారి అంత్యక్రియల నిమిత్తం కేడీసీసీ బ్యాంక్ బ్యాంకు మరియు సొసైటీ వారిచే ఇచ్చు రూ. 10,000 /- లు, వారి కుమారుడైన యర్రంశెట్టి రవి కి సోమవారం వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో కొమాళ్ళపూడి సంఘ చైర్మన్ - కూనసాని నాగబాబు సెక్రెటరీ పాశం సత్యనారాయణ లు అందచేశారు. ఈ కార్యక్రమంలో బండ్రెడ్డి నాగబాబు, కాజా బాలాజీ, మునిపెడ డాక్టర్ పాండురంగారావు మరియు సంఘ సిబ్బంది పాల్గొన్నారు...

### భూగర్భ డ్రైనేజీ పనులు సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేశ్ గౌడ్, బల్లి శ్రీనివాస్.



**జవహర్ నగర్, ఆగస్టు 10:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ హై టెన్షన్ రోడ్డులో గల 90 మీటర్ల ఇరవై ఒక్క లక్ష రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు పనులను ప్రారంభించినమాజీ మేయర్ మరియు జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్, నాయకులు చింతల శ్రీనివాస్, గాజ్వెల్ శంకర్, అబ్బాగోని రాజు గౌడ్ పొలాస కిరణ్ కుమార్, మంద ఆనంద్, తాడి శ్రీనివాస్, మాట్లా శ్రీనివాస్, రఫిక్, పృధ్వి, మంద స్వామి, సోమేశ్, యేసు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో వైభవంగా బోనాల వేడుకలు

**పలారం బండి ఊరేగింపులో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బీజేపీ జిల్లా నాయకుడు నల్ల జయశంకర్ గౌడ్**

**అమ్మవారి దయాకటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ గ్రామం మరియు చింతల్ ప్రాంతాలలో నిర్వహించిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమాలలో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా నాయకుడు నల్ల జయశంకర్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడారు. బోనాల పండుగ తెలంగాణ విశిష్ట సంస్కృతికి, పురాతన సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక అని కొనియాడారు. భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ ఉత్సవాల ద్వారా అమ్మవారి దివ్య ఆశీస్సులు లభించి, తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. కుత్బుల్లాపూర్ గ్రామం మరియు చింతల్ పరిసర ప్రాంతాలు భక్తుల కోలాహలంతో, మంగళవాయిద్యాలతో నిండిపోయాయి. భక్తులు నిష్టతో, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో నల్లా జయశంకర్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకుడు పులి బలరాం, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ధైర్య సహసాలతో గ్యాస్ లీక్ ను అదుపు చేసిన యువకుడు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 10(వార్తాప్రభ)** :ఓ ఇంటిలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ లీక్ అయి మంటలు చెలరేగడంతో ఇంటివారి అరుపులు విన్న ఓ యువకుడు అత్యంత ధైర్య సాహసాలతో సిలిండర్ను బయటికి తీసుకువచ్చి మంటలను అదుపు చేసి స్థానికుల ప్రశంశాలు అందుకున్నాడు. వివరాల్లోకి వెళితే కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ లో ఓ ఇంట్లో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయింది. స్థానికుల అరుపులు విన్న యువకుడు భరత్ సాగర్ వెంటనే మొదటి ఫ్లోర్ కు వెళ్లి గ్యాస్ లీకై మంటలు ఎగిసిపడుతున్న ధైర్యంతో మంటలతో పోరాడి సిలిండర్ ని బయటికి తీసుకొచ్చి పడేశాడు. చేతులు కాలుతాయన్న భయం లేకుండా వెంటనే మంటలను అదుపులోకి తీసుకువచ్చాడు. ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలగకుండా చేసిన భరత్ సాగర్ ధైర్యసాహసాలకు స్థానికులు మెచ్చుకోవడం తోపాటు తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం నాయకురాలు శ్రావణి రెడ్డి సన్మానం చేశారు.

## ఘనంగా యూటీఎఫ్ 52వ ఆవిర్భావ వేడుకలు

**హనుమాన్‌జంక్షన్, ఆగస్టు 10 : (వార్తాప్రభ)**ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యు.టి.ఎఫ్.) 52వ ఆవిర్భావ వేడుకలను బాపులపాడు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ ఉపాధ్యాయులు, పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.ఆర్. ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ




అభివృద్ధి, సంఘం ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెలమర్తి బాబు, మండల ప్రధాన కార్యదర్శి డి.శ్రీహరి, నాయకులు డి.భాస్కర్, ఎస్.వి.శేషాచలపతి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యాదవ భవన్‌కు స్థలం కోసం "నడికూడ బ్రదర్స్" ముందడుగు

### నడికూడ సత్యనారాయణ యాదవ్,నడికూడ అంజనేయులు యాదవ్,నడికూడ రఘునాథ్ యాదవ్,లకు యాదవ సమాజం అభినందనలు







**షాద్ నగర్, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**షాద్ నగర్ ప్రముఖులు"నడికూడ బ్రదర్స్"గా పేరుగాంచిన సత్యనారాయణ యాదవ్, లిఅంజనేయులు యాదవ్ మరియు రఘునాథ్ యాదవ్‌లిలు తమ వంతు సహకారంగా "యాదవ భవన్" నిర్మాణానికి షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్ పల్లి శివార్ సర్వేనెంబర్ 629 లో 600 చదరపు గజాల స్థలాన్ని అందించేందుకు ముందుకు రావడం పట్ల యాదవ సమాజ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. షాద్‌నగర్ తాలూకా లోని యాదవ సమాజానికి ఒక శాశ్వత భవనం ఉండాలనే లక్ష్యంతో చేపడుతున్న ఈ కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. యాదవ భవన్ ద్వారా విద్యార్థులకు విద్యా, కెరీర్ మార్గదర్శకత్వం, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, వివాహ కార్యక్రమాలకు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం తమ విలువైన సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన దాతలు"నడికూడ బ్రదర్స్" అయ్యిన సత్యనారాయణ యాదవ్, అంజనేయులు యాదవ్, రఘునాథ్ యాదవ్ ముగ్గురు దాతలను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, యాదవ సంఘాల ప్రతినిధులు మరియు యాదవ బంధువులు అభినందించారు. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

**"మన ఐక్యత – మన బలం...**మన భవనం -- మన భవిష్యత్" అనే నినాదంతో యాదవ భవన్ నిర్మాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామని నాయకులు తెలిపారు. యాదవ భవన్ నిర్మాణానికి ప్రభుత్వ పరంగా అవసరమైన అనుమతులు, సహకారం పొందేందుకు సంబంధిత అధికారులను కలిసి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు తెలిపారు. యాదవ భవన్ సాధన కోసం యాదవ సమాజం మొత్తం ఐక్యంగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నడి కూడ రఘునాథ్ యాదవ్, షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు షాబాద్ మల్లేష్ యాదవ్ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షుడు నక్క బాల్ రాజ్ యాదవ్,ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు బాలమోని మల్లేష్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,యువత ఉపాధ్యక్షుడు దావాజీ శ్రీనివాస్ యాదవ్,పసుల నర్సింలు యాదవ్,నక్క అంజనేయులు యాదవ్, అనమోని కృష్ణ యాదవ్ వగ్గుల శ్రీశైలం యాదవ్, ఎలుగారి రామకృష్ణ యాదవ్,తిరుపతయ్య యాదవ్,నడికూడ రవి యాదవ్,కుకుట్ల మహేష్ యాదవ్, నడికూడ నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపట్నంలో వైభవంగా నంగాలమ్మకు సారె సమర్పణ

**- ఆషాఢ మాసంలో తొలిసారిగా అమ్మవారికి సారె సమర్పించిన గ్రామస్తులు**

**మహిళల కోలాటాలు.. - మంగళ వాయిద్యాలతో ఘనంగా ఊరేగింపు**

**-భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..**

**- భక్తులకు పులిహోర పంపిణీ**



**కిర్లంపూడి, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆషాఢ మాస పూజల సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం,కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నంగాలమ్మ అమ్మవారికి తొలిసారిగా సారె సమర్పణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .గ్రామస్తులు,మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పసుపు, కుంకుమ,గాజులు,పట్టు వస్త్రాలు,పండ్లు,పిండివంటలతో కూడిన సారెను మంగళ వాయిద్యాలు,కోలాటాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అలంకరణలు నిర్వహించి పసుపు,కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు.ఆషాఢ మాసంలో తొలిసారిగా సారె సమర్పణ జరగడంతో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,పులిహోర పంపిణీ చేశారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ,పాడిపంటలతో,ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూజివీడు ఆర్జీయూకేటీలో ఎన్-జెన్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం



**నూజివీడు, ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ప్రాంగణంలో ఎన్–జెన్ పోస్ట్ ఆఫీస్ ను అధికారులు,అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో విజయవాడ రీజియన్ పోస్ట్మాస్టర్ జనరల్ డాక్టర్ ఎస్ శివరాం ప్రారంభించారు. విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ ఎస్ శివరాం మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా తొలి దశలో 100 ఎన్–జెన్ పోస్ట్ ఆఫీస్ లను 31 డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకునే పూర్తి చేసిందని.అనంతరం మరో 100 ఎన్ జన్ పోస్ట్ ఆఫీస్ లను 31 డిసెంబర్ 2026 కి అభివృద్ధి చేయనున్నారు అని అన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 7 ఎన్–జెన్ పోస్ట్ ఆఫీసులను ప్రారంభించగా,నూజివీడులో ప్రారంభించిన పోస్ట్ ఆఫీస్ రాష్ట్రంలో 8వది కాగా విజయవాడ రీజియన్‌లో 4వది కావడం విశేషం అని ఎన్–జెన్ పోస్ట్ ఆఫీస్ లో ద్వారా ఆధునిక సాంకేతిక,డిజిటల్ సేవలు,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలకు వేగవంతమైననాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. గుడివాడ పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా వివిధ సేవలు అందుబాటులో వచ్చాయని ఆ సేవలను ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ అధికారులు,అధ్యాపకులు,పోస్టల్ శాఖ అధికారులు,పోస్టల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగ శిరోమణికి పలువురు ప్రముఖుల నివాళి



**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 10(వార్తాప్రభ)** బాపులపాడు--వీరవల్లి పాల కేంద్రం అధ్యక్షుడు కసుకుర్తి నిరంజనరావు సతీమణి కసుకుర్తి నాగ శిరోమణి పెద్దకర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, లంక సురేంద్ర మోహన్ బెనర్జీ, గుండపనేని ఉమా వరప్రసాద్, పీఏసీఎస్ ఛైర్మన్ కలపాల నాని, మాజీ సర్పంచులు నందమూరి కృష్ణప్రసాద్, గూడవల్లి రత్నసుధాకర్, కోడెబోయిన బాబీ, ఆత్మూరి బాలాజీ, అమృతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, లంక అజయ్, అవిర్నేని శేషగిరి, ముల్పూరి ప్రభుకాంత్, ఎంపీపీ నగేష్, జెడ్పీటీసీ గంగాభవాని తదితరులు పాల్గొని నాగ శిరోమణి చిత్రపటానికి నివాళులర్పించారు. పలువురు గ్రామస్థులు, ప్రభుత్వ అధికారులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

# మైలవరం పట్టణంలో నేటి నుంచి వన్-వే ట్రాఫిక్ విధానం అమలు

**మైలవరం :ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు నేటి నుంచి అనగా 11 ఆగస్టు 2026 నుంచి వన్–వే ట్రాఫిక్ విధానం అమలు చేయబడుతుందని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సిఐ వాహనాలు ప్రయాణించా ల్సిన మార్గాలను వెల్లడించారు : విజయవాడ వైపు నుంచి మైలవరం వచ్చే బస్సులు లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వై జంక్షన్ పార్క్ సెంటర్ మీదుగా వడ్డెర ఓబన్న విగ్రహం– పంచాయతీ ఆఫీస్–మైలవరం బస్టాండ్

మైలవరం నుంచి విజయవాడ వైపు వెళ్లే బస్సులు, కార్లు, భారీ వాహనాలు మైలవరం బస్టాండ్ నుంచి పంచాయతీ ఆఫీస్– నూజివీడు రోడ్ –వినాయక టెంపుల్ డౌన్ సెంటర్ –ఆల్ఫా సెంటర్ మీదుగా నేషనల్ హైవే కి వెళ్లాలని సిఐ తెలియజేశారు.

**వన్–వేలో నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలి:** నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనీ, రాంగ్ రూట్‌లో ప్రయాణించకూడని కిషోర్ బాబు తెలిపారు.ప్రధాన రహదారిపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు, అవసరమైన సందర్భాల్లో వీల్ క్లాంపింగ్, జరిమానా విధించబడుతుందని స్పష్టంచేశారు. బస్సులు, ఆటోలు ఇతర ప్రజా రవాణా వాహనా లు నిర్దేశిత బస్ స్టాప్‌లలోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలి,దించాలని సూచించారు.

**షాపుల యజమానులకు సూచనలు:** మైలవరం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న షాపుల యజమానులు తమ షాపుల ముందు పార్కింగ్, వస్తువుల ఏర్పాటు లేదా ఇతర కార్యకలాపాల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. తమ షాపుల ముందు రోడ్డు/ఫుట్‌పాత్ స్థలంలో ఇతర వ్యక్తులు తోపుడు బండ్లు, స్టాళ్లు లేదా ఇతర వ్యాపారాలు నిర్వహించేందుకు అనుమతించరాదన్నారు.వినియోగదారులు కూడా ప్రధాన రహదారిపై వాహనాలు పార్కింగ్ చేయకుండా నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలను ఉపయోగించేలా సూచించాలి.

**తోపుడు బండ్లు, చిరు వ్యాపారులకు సూచనలు:** ప్రధాన రహదారిపై తోపుడు బండ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదని, పక్క రోడ్లు లేదా నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే వ్యాపారం నిర్వహించాలన్నారు.

## అయోధ్య నగర్ 286 డివిజన్ లో కోలాహలంగా బోనాల వేడుకలు

**కన్నుల పండువగా ఫలహార బండి ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు**

**భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న నాయకులు, బస్తీ నివాసితులు**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 10, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ పరిధిలోని అయోధ్య నగర్ 286 విభాగం (డివిజన్) లో బోనాల మహోత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఉత్సవాల్లో భాగంగా స్థానిక మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన ఫలహార బండి ఊరేగింపు మరియు పోతరాజుల వీర విన్యాసాలు స్థానికులను, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మంగళవాయిద్యాలు, పోతరాజుల శివసత్తుల సిగాలు, భక్తుల కోలాటాల నడుమ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. కాలనీ వీధులన్నీ పండగ వాతావరణంతో, భక్తిపరవశంతో మార్మోగాయి. ఈ బోనాల వేడుకల్లో కుంట సిద్దిరాములు, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జోయెల్ బాబీ, ఆలయ ధర్మకర్త అచ్చిబాబు మరియు వారి మిత్రబృందం పాల్గొన్నారు. వీరితో పాటు సీనియర్ నాయకులు సమ్మయ్య, ఉమేష్, భాస్కర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని యువత నైపుణ్యం పెంచుకోవాలి.

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్**




**శేరిలింగంపల్లి,ఆగస్టు 10 (వార్తాప్రభ):**మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని యువత నైపుణ్యాలను పెంచుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్‌గౌడ్ సూచించారు.గచ్చిబౌలిలోని డ్రేపర్ స్టార్టప్ హౌస్‌లో నిర్వహించిన 'ఫౌండర్ ఫోర్జ్ఎక్స్--జర్నీ ఆఫ్ ఎక్సలెన్స్' కార్యక్రమంలో విద్యార్థులతో జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడారు. ఏఐ,డిజిటల్ సాంకేతికతను ఉపయోగించుకుని స్టార్టప్‌లు ఏర్పాటు చేయాలని,ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని చెప్పారు.కమ్యూనికేషన్, నాయకత్వం ,సృజనాత్మకత వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.వ్యసనాలకు దూరంగా ఉంటూ లక్ష్య సాధనపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేఎల్,మల్లారెడ్డి విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

**జి.కొండూరు(వెంకటాపురం)ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎల్ నినో 2026 ప్రభావం పై వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు సోమవారం జి.కొండూరు మండలం లోని వెంకటాపురం గ్రామంలో




రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వరి పరిశోధన స్థానం మచిలీపట్నం నుంచి డాక్టర్ కె.నాగేంద్రబాబు చౌడు భూములకు అనుకూలమైన వరి వంగడాలను సూచించారు.అలాగే బెట్ట పరిస్థితు లకు వరి సాగు విధానాన్ని రైతులకు తెలియజే శారు. వ్యవసాయ పరిశోధన స్థానం గరికపాడు నుంచి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ యు.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బెట్ట పరిస్థితిలకు వరిలో మరియు ప్రతిలో చేపట్టవలసినటువంటి యాజమాన్య పద్ధతులను తెలియపరిచారు. బెట్ట పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రతి లో ఎదుగుదల లేనట్లయితే ముఖ్యంగా19.19.19 లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అలాగే కృషి విజ్ఞాన కేంద్రం గరికపాడు నుంచి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.రాజశేఖర్ మాట్లాడుతూ బెట్ట పరిస్థితిలకు ప్రతి మరియు వరిలో వచ్చే పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి అవగాహన కల్పించారు.స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సి హెచ్ సూరిబాబు మాట్లాడుతూ జి.కొండూరు మండలంలోని పంటల పరిస్థితిని అలాగే పంట నమోదు వివరించడం జరిగినది.లాం నుంచి డాక్టర్ పి. సంతోష్ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వీఏఏ లు రఘు, శిరీష,రైతులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కలపై శిక్షణ...



**గుడ్లవల్లేరు:)ఆగస్ట్ 10 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిషత్ కార్యాలయంలో గుడ్లవల్లేరు, నందివాడ మండలాలకు సంబంధించిన జిల్లా జనాభా లెక్కల సిబ్బందికి హ్యాండ్‌బుక్‌పై శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, తహసీల్దార్ బి.లోకరాజు, పెదపారుపూడి ఏఎస్ఓ జి.పద్మిని జనాభా లెక్కల హ్యాండ్‌బుక్‌కు సంబంధించిన అంశాలు, వివరాల నమోదు మరియు నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి సంబంధిత అంశాలపై సూచనలు, మార్గదర్శకాలు అందించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి దేవాలయంలో భక్తులచే అమ్మవారికి ఆషాఢ సారె..



**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీనివాసా సెంటర్ –రామకుళ్ళ వారి వీధిలో వేంచేసి వున్న శ్రీ గోవిందాంబ సమేత వీర బ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో అమ్మ వారికి ఆషాఢ సారె ను భక్తులు సమర్పించారు. దేవస్థాన కమిటీ సభ్యులు, మరియు శ్రీ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ, ఉమాదేవి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం కనులపండువగా జరిగింది. లలితా సహస్రనామ తదితర పారాయణ బ్రాహ్మణం జరిగింది. పెద్దసంఖ్యలో హాజరయిన మహిళలు, పసుపు కుంకుమలు, గాజులు, పూలు పళ్ళు చీరలు మిఠాయిలు అమ్మవారికి సమర్పించారు. చివరగా భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. దేవస్థాన ప్రతినిధులు అమ్మతలూరి పిచ్చేశ్వరరావు, యలమర్తి కోటేశ్వరరావు, తీర్ధ నారాయణ, విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వసుధ బసవేశ్వర రావు, వల్లభాపురపు కృష్ణ కిషోర్, వంగిపురపు వీర రాఘవాచారి, ఆలూరి నాగేశ్వరరావు, ఘంటసాల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరిమికొడదాం.. నవసమాజాన్ని నిర్మిద్దాం..



**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన నశముక్త్ భారత్ అభియాన్ మరియు మిషన్ స్పందన్ కార్యక్రమం లో భాగం గా అవగాహన సదస్సు నిర్వహించినారు. బ్రహ్మ కుమారి యోగ ట్రైనింగ్ టీచర్ కుమారి శైలజ ముఖ్య అతిథిగా విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో యువత మాదక ద్రవ్యాల బారిన పడటం వల్ల నేటి యువత శారీరక, మానసిక అనారోగ్యాలతో పాటు చదువు, ఉపాధిని కోల్పోయి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది అన్నారు. ఇది వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలను, సమాజాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతోంది అని విద్యార్థులకు తెలియ చేసినారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. రవీంద్ర బాబు మాట్లాడుతూ వ్యసనానికి బానిసైన యువకులు ఏకాగ్రత లోపించడం వల్ల విద్యార్థులు చదువులో వెనుకబడిపోతారు. ఈ క్రమంలో కాలేజీలు, ఉద్యోగాల నుండి తొలగించబడటం వల్ల వారి కెరీర్ పూర్తిగా నాశనమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో చీఫ్ గ్రా సతీష్ చంద్ర లైబ్రేరియన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరుణ రసానికి చిరునామా జంధ్యాల పాపయ్య శాస్త్రి

-మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ మట్ట రాజా



**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** తెలుగు సాహితీ చరిత్రలో మానవతా విలువలు కరుణ ప్రేమ సామాజిక స్పృహలను తన కవిత్వం ద్వారా తేటతెల్లం చేసిన కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ప్రజల హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని పురపాలక సంఘం రెవెన్యూ అధికారి మట్టా రాజా పేర్కొన్నారు. స్థానిక ఆంజనేయ పేట లోని సిపిఎం కార్యాలయం సుందరయ్య భవనంలో తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జంధ్యాల పాపయ్య శాస్త్రి జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ జంధ్యాల పాపయ్య శాస్త్రి రచించిన పుష్ప విలాపము వంటి కావ్యాలు తెలుగు సాహితీ చరిత్రలో ఆణిముత్యాలు అన్నారు. విశిష్ట అతిథులుగా ఎం.వి.జి ఆంజనేయులు, పట్టపు చిన్న, జంధ్యాల వెంకట రామశాస్త్రి తదితరులు చేతుల మీదుగా మచిలీపట్నం కి చెందిన ప్రముఖ పద్య కవి డాక్టర్ చింతలపాటి మోహన మురళీకృష్ణ కు జంధ్యాల స్ఫూర్తి పురస్కారాన్ని అందజేశారు. తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త డిఆర్బి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొడాలి శరత్, ఉరిటి రామారావు, ఘంటసాల రామకృష్ణ, తిరుపాల్ గుప్తా, మోకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నెలవారీ పెన్షన్లు..



**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** సోమవారం గుడివాడ పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెలవారీ పెన్షన్ లో భాగంగా 24 మంది కళాకారులకు ఒక్కొక్కరికి 1000, చొప్పున 24,000 రూపాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ 24,000 స్పాన్సర్ చేసిన దాతలు పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు నెరుసు చింతయ్య, అధ్యక్షులు కొడాలి రాజా, మట్టా రాజా, యార్లగడ్డ సత్యనారాయణ, ఎస్ కోటేశ్వరి, ఎంవిజి ఆంజనేయులు తదితరులు ఉన్నారు. వీరందరికీ పట్టణ కళాకారుల సంఘం గుడివాడ వారి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు.. అలాగే ఈ (24,000) తీసుకున్న కళాకారులు కృష్ణ (క్లారినెట్) సుబ్బారావు (సుబ్బిశెట్టి), కొంగ మేడ విజయ, పి. బాబ్జి (మేకప్), రాములు (హార్మోనిస్టు) చంద్రం (హార్మోనిస్టు), జి. రవి, శివ కుమారి, సత్యనారాయణ (డోలక్), గంధం రాజేశ్వరి, బండి రాణీ, ఎస్. లక్ష్మి, రాఘవులు, గొవింద్ (మెకప్), మందా కుమారి, నరసింహ రావు, డి.పద్మా, ఐ.దేవి, జనార్ధన గౌడ్, రామకృష్ణ (డొలక్), బి. సీతాకుమారీ, సుబ్రమణ్యం (సింగర్), మౌనిక, శ్రీను (డొలక్) వీరందరూ ఒక్కొక్కరు 1000 రూపాయలు చొప్పున జీవితకాలం పెన్షన్ పొందుతున్నారు.

# కొడుకుని కాపాడుకోవడానికే చంద్రబాబు డ్రామాలు -కొడాలి నాని

- గుడివాడలో ఉద్రిక్తత.. డీఎస్సీ అక్రమాలపై వైసీపీ నిరసన ర్యాలీకి పోలీసు ఆంక్షలు..
- మాజీ మంత్రి కొడాలి నాని ఆగ్రహం.. సీబీఐ విచారణ డిమాండ్..





**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ చేపట్టిన నిరసన ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించడంతో గుడివాడలో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

**ర్యాలీకి ఆటంకం.. :** రాజేంద్రనగర్‌లోని తన స్వగృహం నుండి పార్టీ శ్రేణులతో ర్యాలీగా బయలుదేరిన మాజీ మంత్రి కొడాలి నాని, ఏలూరు రోడ్డులోని ర్యాలీ ప్రారంభ శిబిరానికి చేరుకున్నారు. శిబిరం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన ఆయన ప్రభుత్వ విధానాలపై తీవ్రంగా విమర్శలు చేశారు.

**"డబ్బులకు అమ్ముకున్న అభ్యర్థులను తొలగించాలి"..** శిబిరం వద్ద కొడాలి నాని మాట్లాడుతూ, డీఎస్సీ అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు చేపడుతున్నామని తెలిపారు. డబ్బులకు అమ్ముడుపోయిన అభ్యర్థులను వెంటనే తొలగించాలని, అక్రమాలపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలలుగా నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడుకును కాపాడుకోవడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులతో నోటీసులు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. అర్ధరాత్రి ఇళ్లకు వచ్చి వైసీపీ నాయకులను పోలీసులు బెదిరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

**"ఢిల్లీలో జరిగినట్లే ఇక్కడా జరుగుతుంది"...** ఢిల్లీలో విద్యార్థుల ఆందోళన దెబ్బకు మంత్రి రాజీనామా చేశారని, ఇక్కడ కూడా అదే పరిస్థితి వస్తుందని కొడాలి నాని అన్నారు. డీఎస్సీ అక్రమాలను తొక్కిపెట్టాలని చూస్తే మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి పరాభవం తప్పదని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక పదింతలు అనుభవిస్తారని వ్యాఖ్యానించారు.

**"సీబీఐ విచారణకు ఎందుకు భయం"..** అక్రమాలు చేయకపోతే సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని, బహిరంగ చర్చ అంటూ మంత్రి లోకేష్ అసలు విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. దమ్ముంటే అధికారంలో ఉండి సీబీఐ విచారణ ఎదుర్కొని నిర్దోషిత్వం నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కోర్టులకు వెళ్లేసరికి ఉద్యోగాలు వచ్చిన వారు రిటైర్ అయిపోతారని, తీర్పు రావడానికి 25 ఏళ్లు పడుతుందని, అందుకే సీబీఐ విచారణ 6 నెలల్లో పూర్తవుతుందని సూచించారు. పరిటాల రవి హత్య కేసులో అప్పటి సీఎం చంద్రబాబు కోరిక మేరకు సీఎం వైయస్సార్ జగన్ పై సిబిఐ విచారణ చేయించారని గుర్తు చేశారు.

**"ప్రతిపక్షంలో ఒకలా, అధికారంలో ఒకలా"..** ప్రతిపక్షంలో ఒకలా, అధికారంలో ఒకలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, దమ్ముంటే వైఎస్సార్ లాగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. "మాది జెన్–జి ఉద్యమం కాదంటున్నారు. ఢిల్లీలో కూడా అలాగే చెప్పి చివరికి రాజీనామా చేశారు" అని ఆయన అన్నారు. అనంతరం పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో పార్టీ శ్రేణులు శిబిరం వద్దే నిరసన కార్యక్రమంతో ముగించారు.

# ఎల్‌నినోపై రైతులకు అవగాహన సదస్సు



**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** వేలేరు గ్రామంలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల మార్పిడి, ఉద్యాన పంటల సంరక్షణపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగింది. జిల్లా ఉద్యానశాఖ అధికారి జ్యోతి మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయిల్‌పామ్ తోటల్లో ఫంగస్ నివారణ చర్యలను వివరించారు. మామిడి పరిశోధన శాస్త్రవేత్త కనకమహాలక్ష్మి, మండల ఉద్యానశాఖ అధికారి చందు రైతులకు సూచనలు అందించారు. రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేలేరులోని 13 చెరువులను పోలవరం కుడికాలువ నీటితో నింపాలని కోరారు. చెరువులు నింపకపోతే సుమారు 400 వ్యవసాయ బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో కోతులు, వీధికుక్కల బెడదను పరిష్కరించాలని రైతులు కోరారు. ఎరువుల కొరత, ముఖ్యంగా డీఏపీ అందకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. పంటలపై ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంచర్ల సత్యనారాయణ, గోళ్ళ శివ నాగమల్లేశ్వరరావు, అంగడాల సీతారామస్వామి, దోనవల్లి మురళీకృష్ణ, నీటి సంఘాల అధ్యక్షులు, వీఏఏ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజమే యువ భారత్ లక్ష్యం






**గుంటూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** మానవుల్ని విడదీసి, మనుషుల మధ్య కలహాలుపెట్టి,కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, సమాజానికి నష్టం కలిగించే మాధక ద్రవ్యాలను ప్రతి ఒక్కరూ దూరంగా ఉంచాలని టిజెపిఎస్ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె వి బ్రహ్మం పిలుపునిచ్చారు. మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు, నషా ముక్త్ యువ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈరోజు కళాశాల జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని,సమాజంలో ఉన్నటువంటి వివిధ రకాల మత్తు పదార్థాలైన పొగాకు, గుట్కా, గంజాయి, కోకేన్, తంబాకు, మనుషుల యొక్క జీవితాలను విచ్ఛిన్నం చేసే మత్తు పదార్థాలు తీసుకుంటే మనకు ఎటువంటి నష్టాలు జరుగుతాయి,వీటికి దూరంగా ఉంటే కలిగే లాభాలు అందరికీ తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జాతీయ సేవా పథకం నోడల్ అధికారి డాక్టర్ జెవి సుధీర్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఏ భాను మురళీధర్,ఇంటర్మీడియట్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్,ఎన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా, కళాశాల వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవరావు, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి సేవలు అభినందనీయం

- గుడివాడలో వాసవి జాగృతి క్లబ్ డిప్యూటీ గవర్నర్ విజిట్ కార్యక్రమం.. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయం లో గరుకుస్థాంభం ప్రతిష్ట..





**గుడివాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో డిప్యూటీ గవర్నర్ విజిట్‌ను ఆదివారం సాయంత్రం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయం నందు గల గోశాలలో గరుకు స్థంభం పునః ప్రతిష్ట చేయడం (కొత్త జ్యోతి కుమారి చలపతి రావుల సహకారంతో), విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ (వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు సహకారంతో), చీరలు, దుప్పట్లు, బియ్యం. పంపిణీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ కొల్లిపర అనసూయ మాట్లాడుతూ గుడివాడ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ క్లబ్ ప్రమాణ స్వీకారం రోజు నుంచి కార్యక్రమాల్ని చక్కగా నిర్వహిస్తున్నారని, ప్రతినిత్యం గోసేవా గుప్పెడు బియ్యం క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ గ్రందె నాగ వెంకట సత్యనారాయణ, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరపతయ్య, కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, కోశాధికారి బచ్చు ఉమామహేశ్వరావు, డిస్టిక్ కో ఆర్డినేటర్లు శేగు బబిత, గాదె మోహన్ బాబు, క్లబ్ సభ్యులు బచ్చు సుదర్శన్, చిట్టూరి కృష్ణమోహన్, నూకల వెంకన్న, సోము శ్రీనివాసరావు, సొలస వెంకటరత్నం, తోమంద్రు వాసుదేవరావు, పోకూరి రాజేశ్వరి, గోళ్ళ మదులత, నారిక మల్లి జయశ్రీ, చిట్టూరి రేణుక, జూపూడి సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనములు నడిపిన ముగ్గురు వ్యక్తులకు జరిమానా విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు

**మచిలీపట్నం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** మద్యం తాగి వాహనములు నడుపుతున్న ముగ్గురు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు వారు ఒక్కక్కరికీ పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. ఆర్ పేట పోలీస్ స్టేషన్ బందరు ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వీరు పట్టుబడ్డారు. వీరిని సోమవారం నాడు కోర్ట్ లో హాజరు పరచగా న్యాయమూర్తి భూపతిన శ్రీనివాసు ఈ జరిమానా విధించారు.

## ప్రముఖ బీసీ నాయకులు, సెక్రటేరియట్ రిటైర్డ్ అధికారి బత్తుల అప్పారావుకి ఘన సన్మానం



**విజయవాడ,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** సుమారు మూడు దశాబ్దాల పాటు ఏపీ సెక్రటేరియట్ లో వివిధ హోదాలలో పనిచేసి ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో సహాయ కార్యదర్శిగా పదవి విరమణ పొందిన ఏపీ సెక్రటేరియట్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అప్పారావు పదవీ విరమణ కార్యక్రమం సత్యనారాయణ పురం లోని నాడార్ ఫంక్షన్ హాల్ నందు బంధుమిత్రుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పారావు బంధుమిత్రులు స్నేహితులు వీరిని ఘనంగా సత్కరించి వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని పదవీ విరమణ అనంతరం కూడా సేవా కార్యక్రమాలతో గడపాలని ఆకాంక్షించారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది సి. శ్రీనివాస్ బాబా, కన్స్యూమర్ కోర్టు జడ్జి ఏవి రమణ, గౌతమ్ డిగ్రీ కళాశాల మాజీ సెక్రటరీ కరస్పాండెంట్ పులుసుగంటి ప్రసాదరావు, పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా నాయకులు కోసూరి రాజ శేఖర్, బీసీ సంఘ నాయకులు శ్రీనివాసరావు మాగంటి శ్రీనివాసరావు పుచ్చకాయల నరసింహారావు వివిధ డిపార్ట్మెంట్ల నుంచి పలువురు ఉద్యోగులు హాజరై వీరికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలి.

-- జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్.



**అమలాపురం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** విద్యార్థులు విద్యలో మరింత ఉన్నతంగా రాణించి, భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్. సోమవారం స్థానిక కలెక్టరేట్లో కలెక్టరు ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాలలో 590కు పైగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వేదాంత లిమిటెడ్ (రవ్వ జెవి ) ప్రోత్సాహంతో రూ.10 వేల నగదు కలెక్టరు చేతుల మీదుగా విద్యార్థులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు కలెక్టరు అభినందనలు తెలిపారు. విద్యార్థులతో జిల్లా కలెక్టరు ముఖాముఖిగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 590కు పైగా మార్కులతో ప్రతిభను చాటిన విద్యార్థులతో పదో తరగతి తరవాత ఏవిధమైన కోర్సులను ఎంచుకున్నారో అనే విషయాలపై విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు . విద్యార్థులు పోటీతత్వంలో ఇంజనీరింగ్, నీట్, యు పి ఎస్ సి, ఐఐటి, పరీక్షలలో డిజిటల్ సాంకేతికతను వినియోగించుకుంటూ విద్య నాణ్యత ప్రమాణాలను పెంపొందించుకోవాలన్నారు.కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ పోటీతత్వం,స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు.విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టరు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 590 కు పైగా పదో తరగతి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు వేదంతా లిమిటెడ్ (రవ్వ జె వి ) ప్రోత్సాహంతో నగదు చెక్కు రూపంలో అందజేసిన విద్యార్థి విద్యార్థినులు: సిరిగినీడి రిషిత లక్ష్మి నిహారిక --- అల్లవరం నంద్యాల కార్తిక --- కాట్రేనికోన గాలిదేవర హర్షిణి సత్య దుర్గ --- కాట్రేనికోన చింతపట్ల జ్యోతిశ్రీ --- అమలాపురం కోన అభిశ్రీ --- రామచంద్రపురం వంగివరపు గాయత్రి --- ఆలమూరు మోక లాస్య --- అల్లవరం కాకిలేటి దేవి శ్రీ ప్రసాద్ --- అల్లవరం కొడవటి భావిక --- మండపేట జుట్టుక డెబోరా బ్లెస్సీ --- రాయవరం పోతు దుర్గ లక్ష్మి సాహితి --- అల్లవరం కొల్ల లక్ష్మి సాయి అమృత --- రాజోలు జగత నాగ సంధ్య --- అల్లవరం అప్పరి వేణు మణిదీప్ --- అమలాపురం మద్దిమిశెట్టి పూజ శ్రీ వెంకట కల్యాణి --- రామచంద్రపురం బొక్క యశ్విన్ --- అయినవిల్లి ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.కె మెహబూబ్ భాష, జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్. శ్రీనివాస్,విద్యార్థి విద్యార్థుణుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నాట్లు వేసిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు...

**కృత్తివెన్ను,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలకు గురైన కృత్తివెన్ను మండలంలోని నాట్లు వేసిన పంట పొలాలను ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కృష్ణా జిల్లాలో ఎల్‌నినో ప్రభావిత ప్రాంతాలైన చినపాండ్రక చెరుకుమిల్లి యండపల్లి నీలిపూడి కృత్తివెన్ను గ్రామాల్లోని పంట పొలాలను శాస్త్రవేత్తలు సందర్శించి పంటల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పంటలపై ఏర్పడుతున్న ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన పంట యాజమాన్య చర్యలపై రైతులకు శాస్త్రీయ సూచనలు అందించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రాలు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, సమతుల్య పోషకాల వినియోగం, చీడపీడల సమగ్ర యాజమాన్య చర్యలను పాటించాలని శాస్త్రవేత్తలు సూచించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తూ, వ్యవసాయ శాఖ మరియు కృషి విజ్ఞాన కేంద్రాల సూచనలు పాటించడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు డ్రా నవీన్ ఏ ఆర్ ఎస్ ఘంటసాల, డాక్టర్ పద్మావతి, లాంగ్ ఫామ్ గుంటూరు డాక్టర్ సిరివిద్య మరి యు రైతులు తదితరులు పాల్గొన్నారు



## మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో

I. P. No. 3 / 2026

Between :

సిరిగిరి నాంచారయ్య --------పిటీషనర్

మరియు

టేకు శ్రీను & 59 వగైరా --------రెస్పాండెంట్స్

To. రెస్పాండెంట్స్ :-

R1) టేకు శ్రీను, S/o. సుబ్బారావు, R/o.D.No.1/11-0, కంకిపాడు గ్రామం,డొంక రోడ్డు, కృష్ణాజిల్లా
R2) సిరిగిరి విజయ్, S/o.ఆశీర్వాదం, R/o.D.No.1-49,. కంకిపాడు గ్రామం, డొంకరోడ్డు, కృష్ణా జిల్లా
R3) శీలం మహేష్, S/o.దుర్గారావు, R/o.D.No.000, కట్లపల్లి కాలనీ, 9వ వార్డు,పెడన మండలం, కృష్ణాజిల్లా.
R4) చెన్నూరి యేసు, S/o.మావుళ్ళు, R/o.D.No2-16,YSR కాలనీ, కొత్తపల్లి గ్రామం, ముదినేపల్లి మండలం , కృష్ణా జిల్లా.
R5) బైలపాటి యేసు, S/o.భాపనయ్య, R/o.D.No.2-79,YSR కాలనీ, కొత్తపల్లి గ్రామం,ముదినేపల్లి మండలం
R6) బైలపాటి దాసు, S/o.అబ్రహం, R/o.D.No.1-20, పెడన,18వ వార్డు, పెడన మండలం, కృష్ణాజిల్లా
R7) సిరిగిరి యెల్సి రావు, S/o.ఏడుకొండలు, R/o.D.No.1/19, పామర్రు గ్రామం, కోటిరెడ్డిపేట, పామర్రుమండలం, కృష్ణా జిల్లా.
R8) సిరిగిరి ఆనందరావు, S/o.ఏడు కొండలు, R/o.D.No.1/23, బంటుమిల్లి గ్రామం, బంటుమిల్లి మండలం, కృష్ణా జిల్లా.
R9) పస్తం వాకలయ్య, S/o.నాంచారయ్య, R/o.D.No.1-45, పెడన,18వ వార్డు,పెడన మండలం,కృష్ణా జిల్లా.
R10) K.సాయి, S/o.సురేష్, R/o.D.No.11/32, పెడన, 18వ వార్డు, పెడన మండలం,కృష్ణా జిల్లా.
R11) సిరిగిరి వెంకన్న, S/o.అగ్గిపోటు, R/o.Not Known, రాజీవ్ నగర్ కాలనీ, 10వ వార్డు, పెడన మండలం , కృష్ణాజిల్లా.
R12) టేకు కొండ, S/o.నరసింహమూర్తి, R/o.D.No.1/20,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం,కృష్ణా జిల్లా.
R13) కళ్యాణి యేసు, S/o.పుల్లయ్య, R/o.D.No.1/23, రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం ,కృష్ణా జిల్లా.
R14) పస్తం నాని, S/o.పాటియ్య, R/o.D.No.1-28,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం ,కృష్ణా జిల్లా.
R15) పస్తం అనిల్, S/o.గాబ్రియేలు, R/o.D.No.1-30, రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం , కృష్ణాజిల్లా.
R16) సిరిగిరి రాజు, S/o.మావుళ్ళు, R/o.తోటగూడెం గ్రామం,పెదపాడు మండలం, ఏలూరు జిల్లా.
R17) పస్తం రవి, S/o.సుబ్బారావు, R/o.D.No.1-149,పెడన,18వ వార్డు, పెడన మండలం, కృష్ణా జిల్లా.
R18) టేకు సమూయేలు, S/o.వెంకటేశ్వర రావు, R/o.తోటమూల,చెంచుల కాలనీ,పెడన,పెడన మండలం, కృష్ణా జిల్లా.
R19) కుమారి గన్నయ్య, S/o.జవహర్ లాల్, R/o.పెడన,18వ వార్డు,పెడన మండలం ,కృష్ణా జిల్లా.
R20) టేకు రాజేష్, S/o.వెంకటేశ్వర రావు, R/o.జానకిరామపురం, బంటుమిల్లి, బంటుమిల్లి మండలం , కృష్ణా జిల్లా.
R21) కళ్యాణి రాజు, S/o. కనక, R/o.D.No.52, జానకిరామపురం, బంటుమిల్లి, బంటుమిల్లి మండలం , కృష్ణా జిల్లా.
R22) శీలం యేసు, S/o.రామారావు, R/o.D.No.11-101, గుడ్లవల్లేరు వార్డు, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా.
R23) బొమ్మిలి రాజేష్, S/o.సోమయ్య, R/o.D.No.1-32,సాలిపేట,చల్లపల్లి గ్రామం,చల్లపల్లి మండలం,కృష్ణా జిల్లా.
R24) సిరిగిరి అంకమ్మ రావు, S/o.అగ్గిపోటు, R/o.D.No.1-36,రాజీవ్ నగర్ కాలనీ, 10వవార్డు, పెడన మండలం, కృష్ణాజిల్లా.
R25) మద్దుల వెంకన్న, S/o.ఆంజనేయులు, R/o.D.No.1-112,గుడ్లవల్లేరు గ్రామం, గుడ్లవల్లేరు మండలం , కృష్ణాజిల్లా.
R26) బైలపాటి సుబ్బారావు, S/o.సత్యం, R/o.D.No.2-14/1,ఏలూరు, భవిశెట్టివారి వీధి, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా.
R27) సాల శ్రీను, S/o.నాంచారయ్య, C/o.సాల వెంకన్న, R/o.D.No.2-47-0,పెడన,14వ వార్డు,పెడన మండలం,కృష్ణా జిల్లా.
R28) బైలపాటి ప్రభుదాసు, R/o.D.No.2-41, 11వవార్డు, హనుమాన్ కాలనీ, పెడన, పెడనమండలం , కృష్ణా జిల్లా.
R29) సాల వెంకన్న, S/o.నాంచారయ్య, R/o.D.No.0000,పెడన, 14వ వార్డు,పెడన మండలం, కృష్ణా జిల్లా.
R30) కళ్యాణి దుర్గారావు, S/o.కనకం, R/o.D.No.1-28,బంటుమిల్లి,జానకిరామపురం,బంటుమిల్లి మండలం,కృష్ణా జిల్లా.
R31) బైలపాటి నాంచారయ్య, S/o.వెంకట పెద్దయ్య, R/o.D.No.1/29,బంటుమిల్లి,జానకిరామపురం, బంటుమిల్లి మండలం, కృష్ణాజిల్లా.
R32) కళ్యాణి రాంబాబు, S/o.శరవయ్య, R/o.D.No.1/19,బంటుమిల్లి,జానకిరామపురం, బంటుమిల్లి, బంటుమిల్లి మండలం, కృష్ణా జిల్లా.
R33) బైలపాటి దుర్గారావు, S/o.వెంకట పిచ్చయ్య, R/o.D.No.2-140,కలిదిండి గ్రామం, మిలటరీ పేట, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.
R34) కళ్యాణి నరేంద్ర, S/o.సుబ్బారావు, R/o.D.No.2-143,కలిదిండి గ్రామం,మిలిటరీ పేట,కలిదిండి మండలం,ఏలూరు జిల్లా.
R35) తూరపాటి దుర్గాప్రసాద్, S/o.హుస్సేన్, R/o.D.No.0000, పగండి గూడెం,ద్వారకా తిరుమల,మండలం,ఏలూరు జిల్లా.
R36) బంగారు సాయి, S/o.విష్ణు, R/o.D.No.2_156,18వార్డు, పెడన గ్రామం,పెడన మండలం,కృష్ణాజిల్లా.
R37) బైలపాటి చిన్నారావు, S/o.దుర్గారావు, R/o.D.No.1/32,రాజీవ్ నగర్ కాలనీ, 10వ వార్డు, పెడన, మండలం , కృష్ణా జిల్లా.
R38) పాలపాటి జాన్ బాబు, R/o.శ్రీను, R/o.D.No.1-41,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం,కృష్ణా జిల్లా.
R39) ఇంగువ ప్రసాద్, S/o.పిచ్చయ్య, R/o.D.No.1-49,రాజీవ్ నగర్ కాలనీ, 10వ వార్డు, పెడన మండలం, కృష్ణా జిల్లా.
R40) ఉప్పలపాటి ప్రేమ్, R/o.D.No.1-421,బందరు ,బందరు మండలం,కృష్ణా జిల్లా.
R41) సిరిగిరి శ్రీను, S/o.అగ్గిపోటు, R/o.D.No.1-50,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం,కృష్ణాజిల్లా
R42) బైలపాటి సుబ్బరాజులు, S/o.నాగ శ్రీను, R/o.D.No.0000,కలిదిండి గ్రామం,మిలటరీపేట, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.
R43) బైలపాటి దుర్గాప్రసాద్, S/o.నాగ శ్రీను, R/o.D.No.2-1-11,కలిదిండి గ్రామం, మిలిటరీ పేట,కలిదిండి మండలం,ఏలూరు జిల్లా.
R44) మద్దుల లక్ష్మీకోటమ్మ, R/o.పెడన,18వ వార్డు,పెడన మండలం,కృష్ణాజిల్లా.
R45) పస్తం కార్తీక్, S/o.అయ్యప్ప, R/o.D.No.1-40,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు. పెడన మండలం, కృష్ణా జిల్లా.
R46) మోతే దయాకర్, S/o.వినోద్, R/o.D.No.1-22,రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడన మండలం, కృష్ణాజిల్లా.
R47) శానాపతి నాగస్వరామి, S/o.సుబ్బారావు, R/o.D.No.0000,పెడన,18వ వార్డు,పెడన మండలం,కృష్ణా జిల్లా.
R48) సిరిగిరి ఏడుకొండలు, S/o.సుబ్బారావు, R/o.D.No.1-31,బంటుమిల్లి,జానకీరామపురం, బంటుమిల్లి మండలం, కృష్ణా జిల్లా.
R49) బైలపాటి నాగ శ్రీను, S/o.సుబ్బారావు, R/o.D.No.1-42-1,కలిదిండి గ్రామం,మిలిటరీ పేట,కలిదిండి మండలం,ఏలూరు జిల్లా.
R50) సిరిగిరి షాలేము రాజు, S/o.యేసేబు రాజు, R/o.D.No.0000,రాజీవ్ నగర్ కాలనీ, 10వవార్డు, పెడనమండలం, కృష్ణాజిల్లా.
R51) చెన్నూరి వెంకటేశ్వర రావు, S/o.పల్లయ్య, R/o.D.No.1-42-1,పెడన, 18వ వార్డు, పెడన మండలం, కృష్ణా జిల్లా.
R52) బైలపాటి దుర్గారావు, S/o.వెంకన్న, R/o.రాజీవ్ నగర్ కాలనీ,10వ వార్డు,పెడనమండలం,కృష్ణా జిల్లా.
R53) బండే అంకమ్మరావు, R/o.D.No.1-1-10,బందరు మంచినీళ్ళ కాలువ, 32వ వార్డు, బందరు మండలం, కృష్ణాజిల్లా.
R54) మార్చి నాయుడు, S/o.గన్నవరం, R/o.12వ వార్డు,హనుమాన్ కాలనీ,పెడన, పెడన మండలం, కృష్ణా జిల్లా.
R55) బైలపాటి రాజు, R/o.D.No.0000,భీమవరం (మండలం ),పశ్చిమ గోదావరి జిల్లా.
R56) బైలపాటి సుబ్బు, R/o.D.No.1-11-0,భీమవరంటౌన్, భీమవరం (మండలం),పశ్చిమ గోదావరి జిల్లా.
R57) పుట్టా అనిల్, S/o.వెంకటేశ్వరరావు, R/o.D.No.0-1/3,కొత్తపల్లి, YSR కాలనీ,ముదినేపల్లి మండలం,కృష్ణా జిల్లా.
R58) సాల బుల్లెమ్మ, W/o.లక్ష్మణ్, R/o.D.No.1-19,18వవార్డు,పెడన,పెడనమండలం, కృష్ణా జిల్లా.
R59) కుంభ లక్ష్మీ, W/o.పెద్దాజీ, R/o.D.No.1-32,18వ వార్డు, పెడన,పెడన మండలం, కృష్ణాజిల్లా.
R60) దేగల కోటినాగులు, S/o.కృష్ణ, R/o.D.No.1-10,18వ వార్డు,పెడన,పెడన మండలం,కృష్ణాజిల్లా.

పై నెంబరు I. P. లో పైపిటిషనరు పై నెంబరు పిటీషన్ ను దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటీషన్ పై ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల ది. 13.08.2026న ఉదయం గం. 10.30ని.లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరుపబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**శీలం సూర్య, పిటిషనరు తరపున న్యాయవాది, మచిలీపట్నం. సెల్ : 78933 82610**

## నూజివీడు కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణ బాధ్యతలు ఎన్.పి.సి.సి. కే - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ఢిల్లీ/ఏలూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** నూజివీడు కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణ బాధ్యతలు నేషనల్ ప్రాజెక్ట్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ కు అప్పగించినట్లు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. నూజివీడులో నెలకొల్పుతున్న కేంద్రీయ విద్యాలయలో ప్రవేశాలు, భవన నిర్మాణాల స్థితిగతులపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సోమవారం లోక్ సభలో కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. నూజివీడుకి కేటాయించిన కేంద్రీయ విద్యాలయం 2026-27 విద్యా సంవత్సరం నుంచే పనిచేయడం ప్రారంభించిందని చెప్పిన మంత్రి, ప్రస్తుతం ఈ కేంద్రీయ విద్యాలయంలో 250 మంది విద్యార్థులు చదువుతున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది తాత్కాలిక భవనాల్లో కార్యకలాపాలను ప్రారంభించారని చెప్పిన కేంద్రమంత్రి, కేంద్రీయ విద్యాలయం కోసం 2026 ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఎకరాల భూమిని ఇచ్చిందని, ఈ భూమిలో చీూజజ ఆధ్వర్యంలో త్వరలోనే శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శాశ్వత భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

## గణేష్ ఉత్సవాల అనుమతుల ప్రక్రియను సులభతరం చేయాలి..

### -జిల్లా కలెక్టర్‌కు అఖిలపక్ష ప్రతినిధుల వినతి



**మచిలీపట్నం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** రానున్న గణేష్ ఉత్సవాలను భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ హిందూ సమైక్యతా వేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వివిధ హిందూ సంస్థల ప్రతినిధులతో కూడిన ప్రతినిధి బృందం కృష్ణా జిల్లా జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించింది. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందే ప్రక్రియ ప్రస్తుతం నిర్వాహకులకు ఇబ్బందికరంగా మారుతున్నం దున, సింగిల్ విండో అనుమతి విధానాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రతినిధి బృందం కోరింది. ప్రతి మండల స్థాయిలో కాల్ సెంటర్ లేదా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి, గణేష్ ఉత్సవాల నిర్వాహకులకు అవసరమైన మార్గదర్శకాలు అనుమతుల ప్రక్రియ సంబంధిత శాఖల సమన్వయాన్ని ఒకే వేదిక ద్వారా అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల నిర్వాహకులు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అనుమతులు సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే గణేష్ మండపాల వద్ద భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్సవాల సమయంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని కూడా ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కోరింది. గణేష్ ఉత్సవాలు ప్రజల భాగస్వామ్యంతో జరిగే ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలని, ప్రభుత్వం కూడా భక్తులకు అనుకూలమైన వాతావరణం కల్పించే దిశగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలతో పాటు వివిధ హిందూ సంస్థలు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తాయని ప్రతినిధి బృందం తెలిపింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కూనపురెడ్డి శ్రీనివాస్ దూళిపాల రాము ప్రసన్నాంజనేయులు వర్రె రాజశేఖర్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం సుభాషిణి లంకిశెట్టి నీరజ శైలత తదితరులు పాల్గొన్నారు.

## ఆకుమర్రు గ్రామంలో రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం అభివృద్ధి.. పాల్గొన్న బొల్లా రాజేష్



**పెడన,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు కృష్ణ జిల్లా తెలుగు యువత నాయకులు బొల్లా రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రెండేళ్ల నమ్మకం -- సంక్షేమం అభివృద్ధి కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొల్లా అంకాలరావు లంకిశెట్టి నాగేశ్వరరావు సంకుల శివ రామకృష్ణ బొల్లా చిన్నమ్ములు గోపి కనకరావు బొల్లా జగదీష్ కాగత నరేంద్ర సిరివివెళ్ళ గోపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలి..

- మొక్కజొన్న విత్తన రైతులకు బకాయిలు చెల్లించాలి.
- కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలి.
- ఉచిత పంటల బీమా అమలు చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం డిమాండ్..



**ఏలూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మొక్కజొన్న విత్తన రైతులకు బకాయిలు చెల్లించాలని, కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలని, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు అన్నే భవనంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న విత్తన రైతులకు కంపెనీలు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను చీటింగ్ చేసిన కంపెనీలపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయకపోవడం వలన రైతులు,కౌలు రైతులు వేసిన వరి నారు మళ్ళు, నాట్లు వేసిన చేలు ఎండిపోతున్నాయని, కృష్ణ డెల్టా రైతాంగం దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు వస్తున్న నీరును కృష్ణా డెల్టా విడుదల చేసి వరి సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలన్నారు. ప్రీమియం పేద రైతులకు, కౌలు రైతులకు భారంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. వర్జీనియా పొగాకు గిట్టుబాటు ధర కల్పించాలని, సరాసరి ధర కిలోకు రూ.310 అమలు చేయాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు, పలువురు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నాపురం హై స్కూల్ లో నైతిక విలువల సదస్సు...



**మచిలీపట్నం,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం ఆల్కట్ లాడ్జి ఆధ్వర్యంలో సోమవారం మచిలీపట్నం నియోజకవర్గం చిన్నాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో నైతిక విలువల విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమాజం సీనియర్ సభ్యులు పెడన మండల మాజీ విద్యాశాఖ అధికారి కారుమూరి రాజేంద్రప్రసాద్, సంస్థ కార్యదర్శి కొత్తగుండు రమేష్, సంస్థ సభ్యులు రాఘవేంద్రరావు ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నల్లూరి అనురాధ విద్యార్థులకు పలు అంశాలపై నైతిక విలువలు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దివ్యజ్ఞాన సమాజం కొన్ని వందల సంస్థలతో సమాజ శ్రేయస్సు కొరకు మంచిని పెంపొందించడానికి దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు అందరు విద్యార్థి దశనుండే నైతిక విలువలతో పెరగాలని బాలాజీ సూచించారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అగ్ర పీఠం వేయాలని చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని బాలాజీ సూచించారు. కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం లో నిరుపేద కుటుంబంలో జన్మించిన ముత్యాల రాజు తన ప్రతిభతో ఐఏఎస్ సాధించి నేడు ముఖ్యమంత్రి కార్యాలయంలో రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారు అని బాలాజీ తెలియజేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన తక్షణమే ఉపాధ్యాయులు తల్లిదండ్రులను దృష్టికి రావాలని బాలాజీ తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండకుండా విద్యార్థులు ఎవరు వాహనాలు నడపరాదని బాలాజీ తెలియజేశారు. చిన్నాపురం హైస్కూలు గత నాలుగు సంవత్సరాలుగా అత్యున్నత విద్య ప్రమాణాలతో ముందుందని అందుకు కృషి చేస్తున్న అధ్యాపక బృందం అభినందనీయమని అన్నారు. పెడన మండల విశ్రాంత విద్యాశాఖ అధికారి కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు తగ్గిపోవటం అత్యంత బాధాకరమని భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం విలువలతో కూడిన జీవితాలను అలవాటు చేసుకోవాలని అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి కొత్తగుండు రమేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ తమ సంస్థ విద్యాలయాల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి నైతిక విలువలతో సమాజాన్ని మంచి మార్గంలో ఉంచడానికి కృషి చేస్తుందని తెలియజేశారు. హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు నల్లరి అనురాధ దివ్యజ్ఞాన సమాజం సభ్యులు రాఘవేంద్రరావు హై స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కలిదిండిలో మీ భూమి- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పాస్ పుస్తకాలు జారీ చేస్తాం.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనాలు..** “ఇప్పటి వరకూ 41 వేల ఎకరాల మేర భూ సమస్యలు క్లియర్ చేశాం. దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్రమలు, ప్రజలకు ప్రయోజన కలిగింది. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశాం. ప్రతీ రైతుకు, భూ యజమానికి రాజ ముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలు జారీ చేసే వరకూ విశ్రమించం. భూమి తమదైనా వేర్వేరు ఇబ్బందులతో రైతులు, భూ యజమానులు ఇప్పటి వరకూ సమస్యలు ఎదుర్కొన్నారు. 1బీ, అడంగల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ లాంటి పాత భూమి రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాం. లింక్ డాక్యుమెంట్లన్నీ ఆన్ లైన్ ద్వారా అందిస్తాం. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి ధృవీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నాం.

## పెడన పట్టణంలో సాగునీటి కోసం రైతుల నిరసన ర్యాలీ....

- ఆంక్షలు విధించిన పోలీస్ లు
- అయినా ముందుకు వెళ్లిన ర్యాలీ...






**పెడన,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** పోలీస్ షోకాజ్ నోటీసులు ఇచ్చినా కూడా ఆగని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలో సాగు నీటి కోసం సోమవారం ర్యాలీ నిర్వహించారు. పెడన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో రైతుల సాగునీటి కోసం భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం జరిగింది. వైసీపీ కార్యాలయం నుంచి బంటుమిల్లి రోడ్డు వరకు రైతులు నాయకులు నినాదాలు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక నాయకులు జన్ను నాగమల్లేశ్వరావు వన్నెంరెడ్డి మహంకాలరావు మాదాసు బాబురావు గరికపాటి రామానాయుడు రాజులపాటి వాణి అచ్యుతరావు దావు భైరవలింగం కొండవీటి నాగబాబు కటకం ప్రసాద్ ఖాజా మైలా రత్నకుమారి సంగా మధు జన్యావుల ఝాన్సీ వన్నం శ్రీలత రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కప్పలదొడ్డి హైస్కూల్ కు మైక్ స్పోర్ట్స్ యూనిఫామ్ బహూకరించిన పూర్వ విద్యార్థులు




**పెడన,ఆగష్టు 10 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి జిల్లా పరిషత్ హైస్కూలు కు అవసరమైన పరికరాలను సోమవారం నాడు పూర్వవిద్యార్థులు అందజేశారు. మైక్ సెట్ క్రీడాకారులకు దుస్తులు అవసరాన్ని ఫిజికల్ డైరెక్టర్ శాస్త్రీ ద్వారా తెలుసుకున్న బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీసైన్సు అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో 1993 - 94 విద్యాసంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆర్థిక సౌజన్యంతో ఇరవై వేలు విలువైన మైక్ సెట్ పదివేల రూపాయల క్రీడాకారుల దుస్తులను హైస్కూలు పూర్వవిద్యార్థులు బూసం ధనపతి కుర్మా జీవన్ గుత్తి మురళి తదితరులు పాల్గొనగా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు వై సుధారాణి పీ డి శాస్త్రీ లకు మొత్తం ముప్పై వేలరూపాయలను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ఎం వై సుధారాణి ఉపాధ్యాయులు రవికుమార్ తీర్ధావతి సత్యవంతుడు పి డి శాస్త్రీ లైబ్రరీసైన్సు అధ్యాపకులు నాగరవి పేరిశెట్టి బూసం ధనపతి కుర్మా జీవన్ గుత్తి మురళి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న మాజీ మంత్రి కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ తో కలిదిండి మార్కెట్ యార్డ్ లో సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు కుమారుడు శ్రీవత్సవ కుమార్, కోడలు శ్రీమతి నాగ జ్యోతి తో పాటు వియ్యంకుడు విన్నకోట ఫణి కుమార్, అంబిక, మనుమరాలు చి జోష్విక

-కైకలూరు,ఆగష్టు 10 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188